కర్నాటక ప్రభుత్వం

# పరిసర అధ్యయనం

## ENVIRONMENTAL STUDIES

## అభ్యాస సహిత పాఠ్యపుస్తకం

## TEXT CUM WORK BOOK

**(పరిష్కృత - REVISED)**

## తెలుగు మాధ్యమం

TELUGU MEDIUM

# 3

## మూడవ తరగతి

THIRD STANDARD

కర్నాటక పాఠ్య పుస్తక సంఘం (రి.)
100 అడుగుల రింగ్ రోడ్డు, బనశంకరి 3వ స్టేజి
బెంగళూరు - 560085.

©KTBS Not to be republished

# Preface

The Textbook Society, Karanataka has been engaged in producing new textbooks according to the new syllabi prepared which in turn are designed based on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages; seven of them serve as the media of instruction. From standard 1 to 4 there are the EVS, mathematics and from $5^{th}$ to $10^{th}$ there are three more core subjects namely mathematics, science and social science.

NCF - 2005 has a number of special features and they are:

- connecting knowledge to life activities
- learning to shift from rote methods
- enriching the curriculum beyond textbooks
- kearning experiences for the construction of knowledge
- making examinations flexible and integrating them with classroom experiences
- caring concerns within the democratic policy of the country
- make education relevant to the present and future needs
- softening the subject boundaries-integrated knowledge and the joy of learning
- the child is the constructor of knowledge.

The new books are produced based on three fundamental approaches namely-Constructive Approach, Spiral Approach and Integrated Approach.

The learner is encouraged to think, engage in activities, to master skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand they help the learner in the all round development of his/her personality, thus helping him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

©KTBS Not to be republished

Young learners in their initial stages of learning i.e., between the ages of 5 and 10, acquire most of the concepts which they need in consolidating learning in later stages. If this learning is properly planned and well executed in the classroom, children may find learning easy and enjoyable.

Based on these principles, in the early stages from class 1 to 5, the following subject areas have been introduced- Mother tongue, state language, English as a practice language, mathematics and environmental studies. Environmental studies include science and social science related to their daily life experiences, information about their environment, society, country, their duties and rights. These topics are presented through interesting situations and activities. Opportunities have been provided for self learning and creativity. At this stage importance is given to children sitting in pairs and groups and to exchange their experiences. The efforts have been made to make illustrations colourful, attractive and meaningful. Teachers are expected to make use of these and help children learn meaningfully and with pleasure. The textbooks aim at making learning interesting, enjoyable and satisfying.

The Textbook Society expresses grateful thanks to the chairpersons, writers, scrutinisers, artists, staff of DIETs and CTEs and the members of the Editorial Board and printers in helping the Text Book Society in producing these textbooks.

© KTBS Not to be republished

Prof. G.S. Mudambadithaya
Coordinator
Curriculum Revision and Textbook Preparation,
Karnataka Textbook Society (R),
Bengaluru, Karnataka

Nagendra Kumar
Managing Director
Karnataka Textbook Society (R),
Bengaluru, Karnataka

# About the book.....

This text book is developed based on the guidelines of the National Curriculum Frame work(NCF-2005), set by the National Council of Educational Research and Training(NCERT) considering the progress in the research and development and the new challenges that humankind is likely to face in the years to come.

While attempting to adopt the NCF 2005 framework to the text books of 'Environmental Studies' for classes 3 and 4 for the State of Karnataka, we have taken into account the socio-economic, environmental and cultural aspects of the State for easy connect and better understanding. We have tried integrating the science and social science concepts by softening the subject boundaries in the text books of Environmental Studies. The idea is that the children should view the natural and the social environments in a holistic manner from the beginning of the school education. We have included a wide range of topics from family to plants and animals to festival on the lines of the NCF 2005 guidelines.

As students move from 2nd standard to higher standards, their observation skills using their senses to gather and record information improve. During this stage, the students are able to observe, explore, experiment, read, write, possess the knowledge of numbers, appreciate, empathise and ask questions about their immediate environment. They start understanding the perspectives. Students discover wider range of things and phenomena, though still predominantly focussed on their immediate environment and day-to-day experiences. They begin to make links and apply knowledge of environment to their daily life. Considering these developments, we have introduced some of the basic concepts of their immediate natural and social environment in the textbooks. We have designed these books with objective of familiarizing children with their surroundings / local knowledge so that they start appreciating the environment they are living in and value every component that comes with it. We also have included simple activities involving observation, measurements, analysis, synthesis to engage them in the learning process and make the learning exciting and participative. The idea is also to stimulate children to enquiry - based learning. We have tried our best to make these books gender neutral in terms of language and presentation of the concepts. At the beginning of every lesson, we have given the competencies that the children should develop after each lesson, to help teachers facilitate the learning process. We have made the books as attractive as possible with illustrations. This has an added advantage of making communication simple and easy.

While the thought provoking para of Rabindranath Tagore from 'Civilization and Progress', which NCF 2005 opens with, is indeed inspiring for every teacher to search and adopt new and innovative teaching-learning approaches, encouraging children's creative spirit and enquiry-based learning, we welcome comments and suggestions from the teachers, parents and public for further refinement.

Environment Education is that Education of the Environment; through the Environment and for the Environment', natural and social.

Dr. R. Shailaja,

Chairperson, Text Book Committee.

© KTBS Not to be republished

# Textbook Committee

## Chairperson:

**Dr. R. Shailaja,** Director, Regional Environmental Studies Center, South Zone, 143, Infentary Road, Bengaluru.

## Members:

**Smt. R.N. Vasantha Sujay,** Asst. teacher, G.H.S, Hebbala, Bengaluru.

**Sri. Ashwathanarayana,** C.R.P., Begli Hosahalli Cluster, Kolar.

**Sri. K.N. Madhusudana Rao,** C.R.P., Hirehalli Cluster, Tumkur.

**Sri. Raghavendra Sunagar,** Asst. teacher, G.H.S, Marakamadinni, Manvi Tq., Raichur.

**Smt. K.V. Geetha,** Asst. teacher, G.H.P.S., Ayodhyanagar, Puttur Tq. Dakshina Kannada.

**Sri V.B. Shinge,** Drawing teacher, Karnataka High School, Dharwad.

## Scrutinizer:

**Prof. G.S. Mudambadithaya,** Co-ordinator, Curriculum revision and Text book preparation, KTBS, Bengaluru.

## Editorial Board:

**Prof. M.R. Nagaraju,** Educationist, Yelahanka upanagara, Bengaluru.

**Prof. H.S. Lakshminarayana Bhatta,** Professor of Physics(Retd.), Basaveshwaranagar, Bengaluru.

**Dr. M.J. Sundar Ram,** Professor of Zoology(Retd.), Girinagar,Bengaluru.

## Translators:

**Sri. G. Ravindra Reddy,** H.M., Govt. Telugu HPS, Shivajinagar, Bengaluru.

**Smt. R.S. Usharani,** H.M., Govt. Telugu HPS, Murphy town, Bengaluru.

## Chief Co-ordinator:

**Prof. G.S. Mudambadithaya,** Co-ordinator, Curriculum revision and Text book preparation, KTBS, Bengaluru.

## Chief Advisors:

**Sri Nagendra Kumar,** Managing Director, KTBS, Bengaluru.

**Smt C. Nagamani,** Deput Director, KTBS, Bengaluru.

## Programme Co-ordinator:

**Smt. N.R. Shylaja Kumari,** Senior Assistant Director, KTBS,Bengaluru.

©KTBS Not to be republished

## About the Revision of Textbooks

Honourable Chief Minister Sri Siddaramaiah who is also the Finance Minister of Karnataka, in his response to the public opinion about the new textbooks from standard I to X, announced, in his 2014-15 budget speech of constituting an expert-committee, to look into the matter. He also spoke of the basic expectations there in, which the textbook experts should follow: " The textbooks should aim at inculcating social equality, moral values, development of personality, scientific temper, critical acumen, secularism and the sense of national commitment", he said.

Later, for the revision of the textbooks from class I to X, the Department of Education constituted twenty seven committees and passed an order on 24-11-2014. The committees so constituted were subject and class-wise and were in accordance with the standards prescribed. Teachers who are experts in matters of subjects and syllabi were in the committees.

There were already many complaints, and analyses about the Textbooks. So, a freehand was given in the order dated 24-11-2014 to the responsible committees to examine and review text and even to prepare new text and revise if necessary. Eventually, a new order was passed on 19-9-2015 which also gave freedom even to re-write the textbooks if necessary. In the same order, it was said that the completely revised textbooks could be put to force from 2017-18 instead of 2016-17.

Many self inspired individuals and institutions, listing out the wrong information and mistakes there in the text, had send them to the Education Minister and to the Textbook Society. They were rectified. Before rectification we had exchanged ideas by arranging debates. Discussions had taken place with Primary and Secondary Education Teachers' Associations. Questionnaires were administered among teachers to pool up opinions. Separate meetings were held with teachers, subject inspectors and DIET Principals. Analytical opinions had been collected. To the subject experts of science, social science, mathematics and languages, textbooks were sent in advance and later meetings were held for discussions. Women associations and science related organistation were also invited for discussions. Thus, on the basis of all inputs received from various sources, the textbooks have been revised where ever necessary.

© KTBS Not to be republished

Another important aspect has to be shared here. We constituted three expert committees. They were constituted to make suggestions after making a comparative study of the texts of science, mathematics and social science subjects of central schools (NCERT), along with state textbooks. Thus, the state text books have been enriched based on the comparative analysis and suggestions made by the experts. The state textbooks have been guarded not to go lower in standards than the textbooks of central school. Besides, these textbooks have been examined along side with the textbooks of Andhra Pradesh, Kerala, Tamil Nadu and Maharashtra states.

Another clarification has to be given here. Whatever we have done in the committees is only revision, it is not the total preparation of the textbooks. Therefore, the structure of the already prepared textbooks have in no way been affected or distorted. They have only been revised in the background of gender equality, regional representation, national integrity, equality and social harmony. While doing so, the curriculum frames of both central and state have not been transgressed. Besides, the aspirations of the constitution are incorporated carefully. Further, the reviews of the committees were once given to higher expert committees for examination and their opinions have been effected into the textbooks.

Finally, we express our grateful thanks to those who strived in all those 27 committees with complete dedication and also to those who served in higher committees. At the same time, we thank all the supervising officers of the Textbook Society who sincerely worked hard in forming the committees and managed to see the task reach its logical completion. We thank all the members of the staff who co-operated in this venture. Our thanks are also due to the subject experts and to the associations who gave valuable suggestions.

©KTBS Not to be republished

**Narasimhaiah**
Managing Director
Karnataka Textbook Society (R)
Bengaluru.

**Prof. Baraguru Ramachandrappa**
Chairman-in-Chief
Textbook Revision Committees
Karnataka Textbook Society (R)
Bengaluru.

# Revision Committee

**Chairman-in-Chief :**

**Prof. Baraguru Ramachandrappa,** State Textbook Revision Committees, Karnataka Textbook Society, Bengaluru.

**Chairperson :**

**Dr.S.Shishupala,** Professor and Chairman, Department of microbiology, Davanagere University, Davanagere

**Members:**

**Smt.K. Mamatha,** Asst. teacher, GHS, Kengeri Upanagara, Bengaluru.

**Sri.K.S. Gireesh,** Asst. teacher, GHS, Jalige, Devanahalli Tq., Bengaluru Rural Dist.

**Smt. G. Renuka,** Asst. teacher, GHS, Honnashettihally, Gubbi Tq., Tumakuru Dist.

**Smt. R.N. Vasantha Sujay,** Asst. teacher, GHS, Hebbala, Bengaluru.

**Smt. A. Lakshmidevi,** Asst. teacher, GHPS, Kaveripura, Bengaluru.

**Smt. B. Hemalatha,** Asst. teacher, GLPS, K. Narayanapura, Bengaluru.

**Artist :**

**Sri. U. Hazarat Ali.,** Lecturer, Department of Fine Arts,Tumkur University, Tumakuru.

**High Power Review Committee Members :**

**Dr. T.R. Anantharamu,** Senior Scientist(Retd.), Geological Survey of India, Bengaluru.

**Prof. V.S. Vatsala,** Principal (Retd.), M.E.S College, Malleswaram, Bengaluru.

**Dr. G.M. Nijaguna,** Principal (Retd.), Vijaya College, Basavanagudi, Bengaluru.

**Prof. K.S. Nataraj,** Professor of Physics(Retd.), National College, Jayanagara, Bengaluru.

**Translators :**

**Sri. G Ravindra Reddy,** A.M, Govt. Telugu and Kannada H.P.S, OPH Road, Shivajinagar, Bengaluru

**Smt R.S. Usharani,** H.M, Govt. Telugu and Kannada H.P.S, OPH Road, Shivajinagar, Bengaluru

**Chief Advisors :**

**Sri. Narasimhaiah,** Managing Director, Karnataka Textbook Society, Bengaluru.

**Smt. C. Nagamani,** Deputy Director, Karnataka Textbook Society, Bengaluru.

**Programme Co-ordinator :**

**Smt. N.R. Shylaja kumari,** Senior Assistant Director, KTBS, Bengaluru.

©KTBS Not to be republished

## విషయ సూచిక


| క్ర.సం. | పాఠంపేరు | పుట సంఖ్య |
|---|---|---|
| 1. | తోటలో ఒక రోజు | 1 - 10 |
| 2. | పచ్చని సంపద | 11 - 18 |
| 3. | గుడ్ల గూబ న్యాయం | 19 - 26 |
| 4. | బిందువు చెప్పిన కథ | 27 - 42 |
| 5. | నీటి సంసారం | 43 - 52 |
| 6. | ఆహార వైవిధ్యం | 53 - 65 |
| 7. | వంటగది | 66 - 74 |
| 8. | ఇల్లు కడదాం | 75 - 78 |
| 9. | అందమైన ఇల్లు | 79 - 85 |
| 10. | మన జ్ఞానేంద్రియాలు | 86 - 94 |
| 11. | దంతాల మహత్యం | 95 - 100 |
| 12. | అపాయాలు - ప్రమాదాలు | 101 - 105 |
| 13. | మన కోసం సౌకర్యాలు | 106 - 114 |
| 14. | రవాణా సౌకర్యాలు | 115 - 121 |
| 15. | లేఖ సంవాదం | 122 - 130 |
| 16. | దీపా వంశవృక్షం | 131 - 136 |
| 17. | నా అలవాట్లు | 137 - 143 |
| 18. | వీరూ మనలాగనే | 144 -148 |
| 19. | జాతర వచ్చింది జాతర | 149 - 154 |
| 20. | నా ఒక రోజు | 155 - 161 |
| 21. | దాగుడు మూతలు దాగే బుట్టి | 162 - 169 |
| 22. | కడవ కథ | 170 - 174 |
| 23. | మనందరి ఇల్లు | 175 - 187 |
| 24. | భూపటం (నక్షం) | 188 - 191 |
| 25. | మా జిల్లా - మీ జిల్లా | 192 - 203 |


©KTBS Not to be republished

# పాఠం - 1
# తోటలో ఒకరోజు

**ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,**
- చూసిన జంతువుల పరిమాణం, ఆకారం, ఆహారం, నివసించు స్థలాల వైవిధ్యతను వర్ణిస్తారు.
- పక్షుల ధ్వని, ఆహారం, నివాసాలు మొదలగు వాటిగురించి వర్ణిస్తారు.

సాయంత్రం పిల్లల గుంపు మాట్లాడుకొంటూ బయలుదేరసాగింది.

వనజ : ఆహా! అక్కడ చూడండి, కొంగల వరుస! ఎంత తెల్లగా ఉంది.

లిఖిత : ఆహా! అవి ఎగురుతూ మన తోట కొలను దగ్గర గల చెట్టుపై కూర్చున్నాయి చూడండి.

అరుణ : అక్కడకు వెళ్ళి చూద్దామా?

[పిల్లల గుంపు తోటలో గల కొలను దగ్గరకు వెళ్ళారు]

తెరేసా : శబ్దం చేయకుండా రండి, చెట్టుపై కొంగలే కాకుండా, ఉడుత, చీమలు, సాలెపురుగు, గబ్బిలం, పిచ్చుక... అబ్బా ఎన్ని జంతువులున్నాయి. అన్నీ ఎగిరిపోతాయి.



**చిత్రంలోగల జంతువుల పేర్లను అందులో ఇవ్వబడిన ఖాళీ స్థలంలో రాయండి.**

Not to be Republished © KTBS

లిఖిత : అంతేకాదు! కొలనులో చూడండి. చేపలు, కప్పలు, కనబడుతున్నాయి. అక్కడ తాబేలు ఈదుతూ ఉంది.

అరుణ : పక్షుల చిలిపిలి రాగాలు వినడానికి ఎంత ఇంపుగా ఉందికదా?

అలి : మనము పక్షులలాగా అరుద్దామా?

**కార్యాచరణం :**

- మీ ఊరిలో మీరు చూసిన పక్షుల పేర్లు రాయండి.

  ____________________

- మీరు ఏ పక్షుల అరుపులు విన్నారో రాయండి.

  ____________________

- మీరు మీ స్నేహితులు వాటి ధ్వనులను అనుకరణం చేయండి.

  ____________________

సీమా : చాలు, చాలు మన అరుపులవల్ల పక్షులు భయపడి పారిపోతాయి?

లిఖిత : ఓహో తోట రంగప్ప ఇటువైపే వస్తున్నాడు. అతనికి పక్షులంటే చాలా ప్రేమ. వాటిని తరిమితే అతనికి కోపం వస్తుంది. గలాట ఆపండి.

రంగప్ప : లిఖితమ్మ, నీవు ఇక్కడికెందుకొచ్చావు?

లిఖిత : కొంగలను చూడటానికి వచ్చాం రంగప్పా.

రంగప్ప : మీకు పక్షుల గురించి తెలుసా?

ఆనంద్ : ఓహో అన్నీ తెలుసు.

రంగప్ప : అలాగయితే నేను కొన్ని ప్రశ్నలను అడుగుతాను జవాబులు చెప్తారా?

అందరూ: ఓహో ............ చెప్తాం.

- పచ్చని రంగు గల పక్షి ఏది? [ ]
- నల్లని రంగు గల పక్షి ఏది? [ ]
- పొడవాటి తోక గల పక్షి ఏది? [ ]
- పొడవాటి కాలు గల పక్షి ఏది? [ ]
- పొడవాటి కొక్కెం గల పక్షి ఏది? [ ]

©KTBS Not to be republished


- పొడవాటి మెడ గల పక్షి ఏది?
- కొంగ ఆహార మేమి?
- గద్ద ఆహార మేమి?
- మీరు చూసిన చిన్న పరిమాణంగల పక్షి ఏది?
- మీరు చూసినపెద్ద పరిమాణంగల పక్షి ఏది?
- ఈ చిత్రంలోగల పక్షియొక్క విశిష్టత ఏమి?



**బాతు**

© KTBS Not to be republished

రంగప్ప : పరవాలేదు, కొంచెం తెలుసుకునే ఉన్నారు. ఇప్పుడు ఇక్కడ కొన్ని గూడులను చూపిస్తాను. ఇవి ఏవో చెప్పండి.






అలి : అబ్బా! ఈ పిచ్చుకగూడు చూడండి. పిచ్చుక మానవులకంటే అందంగా గూడు కట్టిందికదా! దీనికి ఎవరు నేర్పించారు?

**కార్యాచరణం :** పిచ్చుక గూడు ఎలా కడుతుందో మీపెద్దలను / ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి.

రంగప్ప : నిజం. అలి మొన్న ఏమయింది తెలుసా? మిత్రుడు కల్లేశి మొన్న ఇక్కడే దారి ప్రక్కన గొర్రెలు మేపుతున్నాడు. అప్పుడు ఒక కారు వచ్చి నిలిచింది. ఒక వ్యక్తి కారు నుండి దిగి చెట్టులో వ్రేలాడుతున్న పిచ్చుక గూడును లాగబోయాడు, కల్లేశి పరిగెత్తుకొనిపోయి అతన్ని ఆపాడు. ఆవ్యక్తికి ఆశ్చర్యమయింది. "ఎందుకు నన్ను ఆపావు!" అని అడిగాడు. అప్పుడు కల్లేశి చెప్పాడు, "మీరు గూడు తీసుకొని వెళ్ళిపోతారు, పిచ్చుక మళ్ళీ వచ్చి తన గూడు కనబడకుండా కష్టపడటాన్ని నేను సహించలేను."



కల్లేశి పక్షి ప్రేమకు కారులో వచ్చిన వ్యక్తి నిబ్బరపోయాడు. తనకు మంచి పాఠాన్ని నేర్పిన కల్లేశిని పొగడి గూడును ముట్టకుండా వెళ్ళిపోయాడు.

లిఖిత : రంగప్ప, మాకు కూడ పక్షులను మరియు వాటి గూడులను కాపాడటానికి ఇష్టం. దానికి ఏం చేయాలి?

©KTBS Not to be republished

రంగప్ప : మీ పాఠశాలలో లేక ఇంట్లో పక్షులకు చిన్న గూడులను తయారు చేసిచెట్లపై వ్రేలాడదీయండి. పక్షులకు నీరు త్రాగడానికి అక్కడక్కడ చిన్న గిన్నెలలో నీరు పోసి అక్కడక్కడ ఉంచండి. తినడానికి గింజలుగల గిన్నెలను పెట్టండి. మొక్కలు-చెట్లను నాటి, రక్షించండి. దీనివల్ల పక్షుల సంఖ్య అధికమవుతుంది.

**చేసి-చూడండి**

**పక్షికొక గూడు నిర్మించండి**



ఉపయోగించిన కుండను తీసుకోండి. దాని నోటికి ఒక బట్టను కట్టండి. ఆ బట్ట మధ్య భాగంలో పక్షి పోయి వచ్చేటంత రంధ్రం చేయండి. గూడు సిద్ధమయింది. గూడు అడుగు భాగంలో చిన్న చిన్న రంధ్రాలను చేయండి. దీనివల్ల లోపల నీరు నిలవకుండా కారి పోతుంది. పెద్దవారి సహాయంతో గూడును చెట్టుపై వ్రేలాడదీయండి. ప్రతి రోజు నీరు, గింజలు వేయండి.

వనజ : పక్షులవల్ల తోటకు ఇబ్బంది కలుగదా?


రంగప్ప : లేదుబిడ్డా, వీటివల్ల మనకు మంచిదే అవుతుంది. ఇవి పంటలపై గల పురుగులను తింటాయి. దీని వలన పంటలకయ్యే హాని తక్కువ అవుతుంది. కావున పంటలు బాగా పెరుగుతాయి.

**కార్యాచరణం :** వివిధ రకాల పక్షులు రాల్చిన రెక్కలు సేకరించండి. ఏపక్షి రెక్క ఏదో కని పెట్టండి. ఉపాధ్యాయులు లేక పెద్దల సహాయం పొందండి. సేకరించినరెక్కలను పాత పుస్తకంలో అంటించి చిత్రకోశం తయారు చేయండి.

సీమా : అయ్యో! పెద్ద సాలెపురుగు చెట్టులో ఉంది. ఇవి ఇండ్లలో కూడా ఉంటాయి కదా.

©KTBS
Not to be republished

అరుణ : ఔను, ఇండ్లలో బొద్దింక, బల్లి, ఈగ, ఎలుక, పిల్లి, దోమలతో పాటు సాలెపురుగూ ఉంటుంది. మనం పెంచుకొను కొన్ని జంతువులు కూడా ఉంటాయి. ఆవు, బర్రె, గొర్రె పావురం.... ఎన్నెన్నో ఉన్నాయి.





తెరేసా : అయ్యో, ఇదేమి ఎగిరింది?

లిఖిత : భయపడవద్దు, అది కప్ప, కొలను నీటిలోనుంచి నేలమీదికి ఎగిరింది, దుమికింది.

తెరేసా : నీటిని వదలి కప్ప నేలపై ఏం చేస్తూ ఉంది?

ఆనంద్ : తెరేసా నీకు తెలీదా, కప్ప, తాబేలు, మొసలి మొదలైన జంతువులు నీటిలో, నేలపైన రెండింటిలో ఉంటాయి.




వనజ : అలాగయితే నీటిలో మాత్రమే నివసించు జంతువులు ఏవి?

ఆనంద్ : చేప, రొయ్య మొదలగునవి

©KTBS Not to be republished

వనజ : మా అవ్వ ఉండే ఇంటిదగ్గర సముద్రం కూడా ఉంది తెలుసా అక్కడ రొయ్యలు, ఎండ్రకాయలు, తాబేలు, నక్షత్ర చేప, పగడాల జంతువులు, శంఖు జంతువులు ఉన్నాయని అవ్వ చెప్పింది. నేను అక్కడ ఇసుకలో కొన్ని సమయాల్లో ఎండ్రకాయలు, నక్షత్ర చేపలు చూశాను తెలుసా, ఇంకొకసారి వెళ్ళేటప్పుడు శంఖువులను ఏరి తెస్తాను.




రంగప్ప : శంకువులలో అందులోను జంతువులు ఉంటే తీసుకురావద్దు. అవి చనిపోతాయి. సముద్రంలోనే వదలిపెట్టు.

వనజ : అలాగే చేస్తాను.

రంగప్ప : ఎన్ని జంతువులను మీరు చూశారు. వాటి ఆకారం పరిమాణం, అన్ని ఒకే మాదిరిగా ఉన్నాయా?

లిఖిత : లేనేలేదు, ఒక్కొక్కటి వేర్వేరు ఆకారం, రంగు, పరిమాణం అన్నీ వేర్వేరుగా ఉన్నాయి.

రంగప్ప : నిజం. జంతువులలో లెక్కించుటకు సాధ్యంకానన్ని రకాలున్నాయి.

©KTBS Not to be republished

**కార్యాచరణం :** ఈ కింద ఇవ్వబడిన జంతువులను చిన్న పరిమాణంనుండి పెద్దపరిమాణంవరకు వరుసగా జోడించండి.

ఆవు, కుక్క, మేక, పావురం, తేనెటీగ, చీమ, పిచ్చుక, ఏనుగు, మిడత, పిల్లి

__________ __________ __________ __________


__________ __________ __________ __________


వనజ : ఈ చెట్టులో, కొలనులో ఎన్ని రకాల కీటకాలు, పక్షులు ఉన్నాయి.

రంగప్ప : కీటకాలు, పక్షులు కూడా జంతువులే.

అలి : ఆహారంలో కూడా అంతే, కొన్ని గడ్డిని తింటాయి, కొన్ని గింజలు తింటాయి, కొన్ని పురుగులు, మాంసం అన్నింటినీ తింటాయి.

రంగప్ప : ఔను, గడ్డి, గింజలు, పండ్లు, కాయగూరలు ఇలా మొక్కలనుండి లభించునట్టి పదార్థాలను మాత్రం తినునవి శాఖాహారులు. పురుగులు, చేపలు, చిన్న జంతువులు ఇలా ఇతర జంతువులను తినునవి మాంసాహారులు.




© KTBS Not to be republished

సీమా : నేను పండ్లుతింటాను మరియు చేపలు తింటాను.

రంగప్ప : నువ్వు మిశ్రమహారి, కుక్క, పిల్లి మొదలగు జంతువులు కూడా మిశ్రమాహారులే. మొక్కలు, జంతువులనుండి లభించు పదార్థాలను తినునటువంటివి మిశ్రమాహారులు.



**ఆట-ఆడండి**

మైదానంలో శాఖాహారులు, మాంసాహారులు, మిశ్రమాహారులు అని మూడు భాగాలు చేసిన వృత్తం చుట్టూ మీ స్నేహితులతో పాటు నిలబడండి. వృత్తం మధ్యలో గల డబ్బాలో జంతువుల చిత్రాలు ఉన్నాయి. ఒక్కొక్కరు ఒక్కొక్క చిత్రాన్ని తీసుకోవాలి. చిత్రంలో గల జంతువుయొక్క ఆహారాభ్యాసాలకు అనుగుణంగా ఆయా భాగంలో నిలబడాలి. తప్పినవారు ఔట్.




ఈ ఆటను ఇలా కూడా ఆడవచ్చును. మీరు మీ స్నేహితులతో పాటు వృత్తాకారంలో నిలబడండి. ఒక్కరు వృత్తం మధ్యలో నిలబడి, జంతువుల పేర్లను పిలవనీయండి. ఆయా జంతువుల ఆహారాభ్యాసానికి తగ్గట్టు పోయి నిలబడాలి. తప్పయితే ఔట్.

తెరేసా : అయ్యో, చీకటి అవుతున్నది. ఇంటికి వెళ్దాం.

రంగప్ప : సరి, అందరూ ఇప్పుడు ఇంటికి వెళ్ళండి. రేపు ఆదివారం, ఉదయాన్నే త్వరగా లేచి తోటకు రండి. అందరూ చేరి పక్షులను వీక్షిద్దాం.

©KTBS Not to be republished

ఈ జంతువులు ఎక్కడ నివసిస్తాయి? గీతగీచి జతపరచండి.

| అ | ఆ |
|---|---|
| సింహం | పుట్ట |
| పాము | గుహ |
| చేప | చెట్టు |
| కోతి | కొలను |
| తేనెటీగ | బొరియ |
| నక్షత్రచేప | నది |
| కొంగ | గూడు |
| ఎలుక | సముద్రం |
| బొద్దింక | తేనెగూడు |
| పిచ్చుక | సందులు |

కార్యాచరణం : కింది చిత్రంలో కనబడు జంతువుల పేర్లను వాటి ముందు గల ఖాళీ స్థలాల్లో రాయండి.



©KTBS not to be republished

# పాఠం - 2

# పచ్చని సంపద

**ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,**

- మొక్కల పరిమాణ. పెరుగు ప్రాంతం, రంగు మరియు ఆకారాలలో గల వైవిధ్యత గురించి తెలిసిన విషయాలను వ్యక్తపరచగలరు. మరియు మొక్కలను పెంచుటకు ఆసక్తి చూపుతారు.
- వారి ప్రాంతాలలో కనబడు మొక్కల వైవిధ్యత గురించి తెలుసుకుంటారు.
- పంటల గురించి తెలుసుకుంటారు.
- వివిధ రకాల ఆకులను సేకరించి, వాటి ఆకారం, రంగు, నిర్మాణం, వాసన గురించి చర్చిస్తారు.
- కొన్ని ఋతువులలో ఆకులు రాలుటను గమనిస్తారు.
- రాలిన ఆకులను ఉపయోగించి, సేంద్రీయ ఎరువులను తయారు చేయు విధానాన్ని తెలుసుకుంటారు.
- వివిధ రకాల వస్తువులపై చిత్రీకరించిన ఆకులను గుర్తిస్తారు.

వెనుకటి తరగతిలో మీరు ఇదివరకే మొక్కల గురించి కొంచెం తెలుసు కొన్నారు. మీ చుట్టూ ఉన్న అనేక మొక్కలను మీరు గమనించియుండవచ్చు. వాటిలో మీరు గుర్తించగల 10 మొక్కల పేర్లను కింద రాయండి.

__________, __________, __________, __________,

__________, __________, __________, __________,

__________, __________,

గులాబి, మందార మొక్కలను గమనించండి. వీటి రెమ్మలు మొక్కల అడుగుభాగం నుండే గెణుపులు గెణుపులుగా పెరుగుతాయి కదా? దీనివల్ల ఈ మొక్కలు పొదలాగా కనబడును. అందువల్లనే ఈ మొక్కలను **'పొద'** లేక **'పొదలు'** అంటారు.

©KTBS Not to be republished

ఇప్పుడు మీరు పట్టీచేసిన మొక్కలలో మూలికలు (చిన్నమొక్క) పొదలు/ చెట్లు/ తీగలు ఏదో చెప్పండి.

ఈ మొక్కలను మూలికలు (చిన్నమొక్క), పొదలు, చెట్లు (వృక్షం) తీగలుగా ఎందుకు విభజించారో వివరించండి.



మూలికల చిన్న పరిమాణపు మొక్కలు. వీటి కాండాలు మృధువుగా నుండును.



పొదల కాండాలు కొంచెం గట్టిగా ఉంటాయి. రెమ్మలు మొక్క అడుగుభాగం నుండే పుట్టి వ్యాపించియుంటాయి.



చెట్టు (వృక్షల) కాండాలు గట్టిగా ఉంటాయి. ఇవి ఎత్తుగా పెరుగును.




తీగల కాండాలు పొడవుగా ఉండి, సన్నగా ఉంటాయి.

మొక్కలను వాటి ఎత్తు కాండం గట్టితనాన్ని బట్టి వాటికి అనుగుణంగా మూలికలు, పొదలు, చెట్లు (వృక్షం) మరియు తీగలు అని వర్గీకరిస్తారు.

©KTBS Not to be republished

మొక్కలనుండి మనకు ఆహారం, మేత, ఎరువు, వంట చెరకు, పండ్లు ఔషధాలు మొదలగునవి లభిస్తాయని మీకు తెలుసును. ఇవన్నీ మొక్కల వివిధ భాగాలనుండి వస్తాయి.

**కింది చిత్రంలో మొక్క భాగాల పేర్లను ఇచ్చిన స్థలంలో రాయండి.**



**మీరు చూసిన ఒక మొక్కయొక్క వివిధ భాగాల రంగులు రాయండి.**

ఆకు ______________ వేరు ______________

కాండం ______________ కాయ ______________

పుష్పం ______________ పండు ______________

**చదివి-తెలుసుకోండి**

- ఆకులు సామాన్యంగా పచ్చగా ఉంటాయి.
- కాండం పచ్చ, ఊదా, లేక బ్రౌన్ రంగులో ఉంటుంది
- పుష్పాల రంగులు అనేకం - ఊదా, పసుపు, తెలుపు, కేసరి ఇత్యాది.
- కాయ సాధారణంగా పచ్చగా ఉంటుంది.
- పండ్లు వివిధ రంగులలో ఉంటాయి. ఎరుపు, పసుపు, పచ్చ మొదలగునవి.

©KTBS Not to be republished

మీ ఇంటిలో ఉపయోగించు మొక్కల వివరాలను మాదరిలో చూపిన విధంగా కింది పట్టికలో రాయండి.

| | మొక్క పేరు | మొక్క / పొద/ వృక్షం/ తీగ | మొక్కభాగం | ఉపయోగం |
|---|---|---|---|---|
| మాదరి: | బీరతీగ | తీగ | కాయ | కూరగాయ |
| | | | | |

**కార్యాచరణం :**

- మీ స్నేహితుల పట్టికలో, మీ పట్టికను చేర్చి, ఒక పెద్ద పట్టికను తయారు చేసి, పాఠశాలలో ప్రదర్శించండి.
- మీ స్నేహితులతో కలిసి ఇంటి చుట్టూ పాఠశాల చుట్టూ పెరుగు ప్రతి రకపు మొక్కను లెక్కించండి.
- కొత్తిమీర, పుదీనా, కరివేపాకు, ఆకులను వంటకు ఉపయోగిస్తారు? ఎందుకు? తెలుసుకోండి. ఎక్కువ వాసన కలిగిన ఆకులు గల ఐదు రకాల మొక్కల పేర్లను రాయండి.

____________ ____________

____________ ____________

____________

- వివిధ రకాల ఆకులను సేకరించండి. వాటి పరిమాణం, ఆకారాన్ని గమనించండి. వాటిని ఎండబెట్టి ఇదివరకే ఉపయోగించిన నోటు పుస్తకంలో అతికించండి.

©KTBS Not to be republished

**పాడి-ఆనందించండి.**


నేను పచ్చటి మొక్క ప్రాణం
చూడు నా పరిమాణం,
వివిధ ఆకారాలు మాత్రం
అపురూపానికి మార్పు రంగు
ఇంకా మంచి సువాసన.





పుట్టి పెరిగి రాలిపోయి
అగునే నా ఎరువు
సారంగా మళ్ళీ వెళ్ళి
చేరును మొక్కలకు

మొక్కలపై ఉండి నేను
వాటి సేవ చేస్తాను
రాలి చదరిపోయి పడి నేను
మళ్ళీ దాన్ని చేరుతాను.




**కార్యాచరణం :** మీ స్నేహితులతో కలిసి పాఠశాలలో రాలిపడిన ఆకులను ఒకచోట సేకరించండి. ఆకులతో ఎరువును తయారు చేయడం ఎలాగో మా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి. తరువాత అందరూ కలసి ఎరువును తయారు చేయండి. ఈ ఎరువును దేనికి ఉపయోగిస్తారో మీ స్నేహితులతో చర్చించండి ఉపయోగించండి.

©KTBS Not to be republished

వివిధ రకాల ఆకుల చిత్రాలు గీయండి.

**చేసి-చూడండి**

- మట్టిని తేమచేసి, దానిపై ఆకులను ఒత్తి చిత్రాలు గీయండి.
- కాగితాన్ని కత్తరించి, ఆకుల ఆకృతులను తయారు చేయండి. వీటన్నింటికి రంగు వేయండి.

**వివిధ వస్తువులపై చిత్రీకరించిన ఆకులను గమనించండి.**




**చేసి-చూడండి.**

ఆకులలో తోరణం చేసి పాఠశాలను అలంకరించండి.

©KTBS not to be republished

మీరు నీటిలోగల మొక్కలను గమనించియుండవచ్చు. అవి ఏవో చెప్పగలరా?



తామర, నీటిలిల్లి మొదలగు మొక్కలు నీటిలో పెరుగుతాయి. ఇదిగో వాటి ఆకులు చూడండి. అవి తేలినట్లు కనబడుతున్నాయి.



పెద్ద వృక్షాల కాండాలపై పెరుగు మొక్కల గురించి మీకు తెలుసా? ఊరిలో తిరిగేటప్పుడు వాటిని గమనించండి. ఇవే అప్పు మొక్కలు.



పొలాలను గమనించారా? అక్కడ ఏమేమి పండిస్తారు? ఖాళీస్థలాల్లో రాయండి. ఉపాధ్యాయుల సహాయం పొందండి.

__________, __________, __________, __________, __________,

__________, __________, __________, __________, __________.

Not to be republished ©KTBS

## చదివి-తెలుసుకోండి

మనం దిన నిత్యం ఉపయోగించు బియ్యం, రాగులు, జొన్నలు, గింజలు, పప్పుదినుసులు, నూనెగింజలు - మొదలగునవి మనకు మొక్కలనుండి లభిస్తాయి. ఈ మొక్కలను పెద్ద ప్రమాణాలలో పండిస్తారు. అందువల్ల వీటికి విశాలమైన స్థలాలు కావాలి. ఈ స్థళాలే పొలాలు. ఇక్కడ పండే మొక్కలే పంటలు.

మీ చుట్టు ప్రక్కల ఎన్ని రకాల మొక్కలు ఉన్నాయి. వాటినుండి మనకు ఎన్ని రకాల వస్తువులు లభిస్తాయో అని మీకిదివరకే తెలిసింది.

**చేసి-చూడండి**

- మీ కుటుంబ సభ్యులతో ఇంటిలో పెరటి తోటను చేయండి. పూలు, కాయగూరలు, పండ్ల మొక్కలను పెంచి వాటికి నీరు, ఎరువు వేసి బాగా పెంచండి.
- మీ స్నేహితులతో కలసి ఉపాధ్యాయుల సహాయంలో పాఠశాలలో వివిధ రకాల మొక్కలను పెంచండి, పోషించండి.



- అనవసరంగా మొక్కలు, ఆకులు లాగకుండా చూసుకోండి.

Not to be republished ©KTBS

# పాఠం - 3

# గుడ్ల గూబ న్యాయం

**ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,**

- సజీవులకు, నిర్జీవులకు గల భేదాలను గుర్తిస్తారు.
- జంతువులకు మరియు మొక్కలకు గల పోలికలు, వ్యత్యాసాలను గుర్తిస్తారు.



ఒకసారి మట్టికి, మామిడి చెట్టుకు నేను గొప్పా, నువ్వు గొప్పా అనే విషయం గురించి వాదన ప్రారంభమయ్యింది. వాదన ఎక్కువైంది.

అరుపులు విని పిల్లక్క, కోతన్న, పామన్న, గుడ్ల గూబక్క అందరూ అక్కడ చేరారు. అందరూ గూబక్కను జగడానికి పరిహారం చేయమని కోరారు. సరి! గూబక్క గొంతును సరి చేసుకొని, ఇద్దరికి తమ వాదాన్ని చెప్పమని సూచన నిచ్చింది.



© KPS Not to be republished

మట్టి : నేను లేనిచో ఈ మామిడి ఎక్కడ ఉండేది? నేను లేకుండా అది మొలవలేదు. దానికి కావలసిన ఆహారం, నీరు అన్నీ నేనే ఇస్తాను. అందువల్ల నేనే ఎక్కువ.

మామిడి : నేను అందరికి తియ్యటి పండ్లు ఇస్తాను. పక్షులు గూడు కట్టుకోవడానికి అవకాశం కల్పిస్తాను. పైగా నేనొక జీవి కూడా.

గుడ్ల గూబ : అరే మామిడీ నీవు జీవి అని ఎలా చెప్పగలవు?

మామిడి : చూడు మొదటిదిగా నానుండి నాలాంటి చెట్లు పుడుతాయి. రెండవది, నా బీజాలు మొలకలై మొక్కలు పుట్టి, పెరిగి నాయంత పెద్ద చెట్లవుతాయి.

గుడ్ల గూబ : సరిసరి, మట్టికి ఈవన్నియు కావు. అయితే మీరు పెరగడానికి నీరు, ఆహారం అవసరం. అవి ఎలా దొరుకుతాయి?

మామిడి : మట్టినుండి

గుడ్ల గూబ : చూశావా, నీవు పెరగడానికి మట్టి కావాలి.

మామిడి : అయితే నా రాలిన ఆకుల నుండి నాకు ఆహారం వస్తుందికదా.

మట్టి : అయితే నా ద్వారానే అదీ వచ్చేది.

గుడ్ల గూబ : చూశారా మనకు ఇద్దరు కావాలి. ఇక్కడ ఎవరూ ఎక్కువకాదు. ఎవరూ తక్కువకాదు.

ఉడుతన్న : గుడ్ల గూబ మామిడి జీవి అని చెప్పింది. అలాగయితే మట్టి?

గుడ్ల గూబ : అది పెరగదు దానికి ఆహారమూ అవసరం లేదు, అందువల్ల అది జీవికాదు. అది నిర్జీవి.

కోతన్న : కాదక్కా, మీరు ఇద్దరూ సమానం. ఇద్దరు కావాలన్నావు ఎందుకు?

©KTBS Not to be republished

గుడ్లగూబ : మన చుట్టూ చూడు కోతన్న, మట్టి ఉంది, నీరుంది, గాలి అన్నీ ఉన్నాయి. ఇవన్నీయు నిర్జీవులు, అయితే మీరే ఆలోచించండి. గాలి, నీరు, మట్టి లేకుండా బ్రతకడానికి అవుతుందా?

అందరూ : కానే కాదు

గుడ్లగూబక్కకు చుట్టు ప్రక్కల వారంతా జై కొడుతూ చదరిపోయారు.

మీరు మీ చుట్టూ చాలా రకాల వస్తువులు చూసి ఉంటారు. వాటిని సజీవులు, నిర్జీవులుగా విభజించి, కింది పట్టికలో రాయండి.

| ప్రాణం గల వస్తువులు (సజీవులు) | ప్రాణం లేని వస్తువులు (నిర్జీవులు) |
|---|---|
| | |

సజీవులు, నిర్జీవులను ఎలా గుర్తించగలరు? గూబక్క మాటలు గుర్తుంచుకోండి.

©KTBS Not to be republished

**కింది చిత్రాలు పోల్చండి.**

| ముందు | తరువాత |
|---|---|
|  |  |
|  |  |
|  |  |
|  |  |
|  |  |

ఇక్కడ సజీవులు ఏవి? సజీవులను ఎలా గుర్తించారు?


**సజీవులు పెరుగుతాయి.**

©KTBS Not to be republished



పై చిత్రాలను గమనించండి. మీరేమి తెలుసుకొన్నారు చెప్పండి. బల్ల కుర్చీలు ఆహారం తినునా?

**సజీవులన్నింటికి ఆహారం కావాలి.**




పై చిత్రాల నుండి మీకేమి తెలిసింది?

©KTBS Not to be republished

పుస్తకంనుండి మరొక పుస్తకం, బొమ్మనుండి మరొక బొమ్మ పుట్టుతుందా? ఆలోచించండి.

**సజీవులు తమనే పోలినటువంటి జీవులకు జన్మనిస్తాయి.**

**కింది చిత్రాలు గమనించండి.**



పై చిత్రాల నుండి మీ కేమి తెలిసింది?

**సజీవులు శ్వాసిస్తాయి.**

**చేసి-చూడండి**



రాగి, వంకాయ, టొమాటో, మిరపకాయ వీటిలో ఏదైన ఒకదాని విత్తనాలను సేకరించండి. ఒక ఖాళీకుండ లేక డబ్బాలో మట్టిని నింపండి. సేకరించిన ఆ విత్తనాలను ఆ మట్టిలో నాటండి. ప్రతిరోజు కొంచెం నీటిని చిలకరించండి ఒకవారంలో జరుగు మార్పులను గమనంపెట్టి చూడండి. మార్పులను ఇక్కడ రాయండి.


______________________________

______________________________

మొక్కలు, జంతువులు సజీవులు, గాలి, నీరు, మట్టి మొదలైనవి నిర్జీవులు. సజీవులు బ్రతకటానికి గాలి, నీరు, మట్టి కానే కావలెను, జీవులు, నిర్జీవులు కలిసి జీవించడమే పరిసరం.



©KTBS Not to be republished

మొక్కలు, జంతువుల మధ్యకొన్ని పోలికలు గలవు ఉదాహరణకు, మొక్కలు మరియు జంతువులు శ్వాసిస్తాయి. ఇక్కడ ఇచ్చిన చిత్రాలను గమనించండి ఆ పోలికలు ఏంటో ఆవరణంలో రాయండి.













© KTBS Not to be republished

మొక్కలు, జంతువుల మధ్యగల వ్యత్యాసాలు గమనించారు కదా? కింద ఇచ్చిన చిత్రాలు చూడండి. కనబడు వ్యత్యాసాలను ఆవరణంలో రాయండి.










©KTBS Not to be republished

# పాఠం - 4

# బిందువు చెప్పిన కథ

**ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,**

- నీటి వివిధ మూలాలను గుర్తిస్తారు.
- ఇంటికి ఉపయోగించు నీటిని ఎంత దూరంనుండి తెస్తారో వివరిస్తారు.
- ప్రతి నిత్యం పనులకు నీటి అవసరం / ఉపయోగించు ప్రమాణం తెలుసుకుంటారు.
- నీటిని సేకరించు పరిమాణం, ఆకారం, చేసిన వస్తువుల గురించి చర్చిస్తారు.
- నీటిని సేకరించు మరియు ఉపయోగించు విధానాలలో అనుసరించు సురక్షిత విధానాలను తెలుసుకుంటారు.








©KTBS Not to be republished





©KTBS Not to be republished
















©KTBS
Not to be republished





**కార్యాచరణం**

పిల్లలూ... కింది చిత్రంలో నా మూలాలు దాగి ఉన్నాయి. వాటిని కని పెట్టగలరా...?


నది




చెరువు



వర్షం




వాగు




| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| చే | ర | చె | రు | వు | స | మ |
| తి | వ | జ | న | ళ్ళ | డ | న |
| పం | ర | గ | ఝ | రి | న | ది |
| పు | వ | స | ళ | స | ము | ద్రం |
| స | హా | రో | కుం | ట | న | మ |
| వ | ర్షం | వ | బా | హ | బా | ళ్ళ |
| జ | గ | ర | వి | జ | వా | గు |

ఝరి



బావి





సముద్రం




చేతి పంపు

©KTBS Not to be republished




పిల్లలూ... మీరిప్పుడు మీ ఊరిలోగల
నా మూలాలను రాయండి చూద్దాం...

| | |
|---|---|
| | |
| | |
| | |



కొళాయిని
రాశారా...? అది
కూడా సరినే...




బిందువన్నా... కొళాయి నీటి
మూలం కాదా? మేము దానినుండే
నీటిని సేకరిస్తాం తెలుసా...?


అయితే కొళాయి నా మూలం కాదు అని
మీకు తెలీదు. వేర్వేరు మూలాలనుండి
నేను కొళాయిలో వస్తాను. తెలుసా?
ఉదాహరణకు, నేను చెరువునుండి
రావచ్చు, నదినుండి రావచ్చు.




©KTBS Not to be republished




పిల్లలూ... మీరు నన్ను ఏయే పనులకు ఉపయోగిస్తారో ఇక్కడ ఇచ్చిన బిందువుల చిత్రాలలో రాసి తెల్పండి.






సరి, ఇప్పుడు మీ ఇంటికి నన్ను ఎక్కడ నుండి తెస్తారు? రాయండి చూద్దాం.




©KTBS Not to be republished




ఇవన్నీ మీ
ఇంటినుండి
ఎంత దూరంలో
ఉన్నాయి?






పిల్లలూ... మీ ఇంటికి నన్ను ఎవరు తెస్తారు? ఇక్కడ ఇచ్చిన బిందువులలో జవాబు రాయండి.





©KTBS
Not to be republished




**కార్యాచరణం**

ఇప్పుడు మీరందరూ ఇక్కడ ఇచ్చిన పట్టికను గమనించి చదవండి. తరువాత పనికి ఉపయోగించు నీటి మూలాన్ని సరైన చదరంలో గుర్తించండి.

| పనులు | నది | చెరువు | బావి | చేతి పంపు | వాగు | సముద్రం | ఝరి |
|---|---|---|---|---|---|---|---|
| |  |  |  |  |  |  |  |
| త్రాగడానికి | | | ✓ | | | | ✓ |
| పాత్రలు కడగడానికి | | | | | | | |
| బట్టలు ఉతకడానికి | | | | | | | |
| స్నానం చేయడానికి | | | | | | | |
| వంట చేయడానికి | | | | | | | |
| చెట్లు-మొక్కలకు వేయడానికి | | | | | | | |
| పెంపుడు జంతువులను శుభ్రం చేయడానికి | | | | | | | |
| వాహనాలు కడగటానికి | | | | | | | |



పిల్లలూ, మీ పాఠశాలలో ఏ ఏ మూలాలనుండి త్రాగునీటిని తెస్తారు?



©KTBS Not to be republished

నన్ను మీ ఇంటిలో ఎందులో సేకరించియున్నారు? చిత్రం చూసి గుర్తు వేయండి. అలాగే కింద ఇచ్చిన స్థలంలో ఇవి ఏ ఏ వస్తువులతో చేశారో రాయండి.



 ✓

మట్టి


 ☐

 ☐


 ☐


 ☐


 ☐


 ☐

©KTBS Not to be republished






©KTBS Not to be republished



నీటిని సేకరించడానికి మట్టి, ప్లాస్టిక్, స్టీల్, రాగి మొదలైన వస్తువులతో తయారుచేసిన పాత్రలను ఉపయోగిస్తారు.

**కార్యాచరణం**

మీ ఇంట్లో ఎలాంటి సేకరణ పాత్రలున్నాయి? ఎన్ని ఉన్నాయి? లెక్కించి రాయండి.


| **పాత్రలు** |  |  |  |  |
|---|---|---|---|---|
| స్టీల్ | 4 | 2 | - | - |
| ప్లాస్టిక్ | | | | |
| మట్టి | | | | |
| ఇత్తడి | | | | |
| రాగి | | | | |
| ఇతర | | | | |

మీ ఇంటిలో నీటిని సేకరించు పెద్ద, చిన్న పాత్రల చిత్రాలు గీయండి.







| | |
|---|---|
| | |
| **చిన్న పాత్ర చిత్రం** | **పెద్ద పాత్ర చిత్రం** |




©KTBS Not to be republished







©KTBS
Not to be republished



ఔను పిల్లలూ... త్రాగు నీరు స్వచ్ఛంగా ఉండాలి. సేకరించిన పాత్రకూడా శుభ్రంగా ఉండాలి. ఇక్కడ వినండి.



మరిగించి, చల్లార్చి,మూసి ఉంచిన నీటినే త్రాగండి. దీనివల్ల ఆరోగ్యం బాగుంటుంది.



త్రాగు నీటిని కొళాయివున్న పాత్రలో సేకరించి, ఉపయోగించడంవల్ల మన చేతుల్లో గల మురికి నీటిని చేరకుండా అరికట్టవచ్చును.




పెద్ద పాత్రనుండి నీటిని తీయునప్పుడు పిడి గల పాత్రను ఉపయోగించండి.


కింది చిత్రం గమనించండి.

**చదివి-తెలుసుకోండి**

స్వచ్ఛమైన నీటినే త్రాగాలి కావున త్రాగు నీటిని ఎల్లప్పుడూ మూసియుంచవలెను. నీటిని త్రాగడానికి తీయుటకు ముందుగా చేతులు కడుగుకోవాలి.





©KTBS Not to be republished



**కార్యాచరణం**

పిల్లలూ... మీరిప్పుడు ఒక పని చేయండి. ఒక రోజుకు మీకు ఎంత నీరు కావాలో కొలిచి రాయండి.



సరి బిందువన్నా, మేమందరం లెక్కిస్తాం..

| ప్రతి నిత్యం చేయు పని | గ్లాసుల సంఖ్య | చెంబు/మగ్‌ల సంఖ్య | బిందెల సంఖ్య | బకెట్ల సంఖ్య |
|---|---|---|---|---|
| తెల్లవారు జామున చేతులు కాళ్ళు కడుక్కోవడానికి | | 5 | | |
| త్రాగడానికి | 8 | | | |
| స్నానం చేయడానికి | | | | |
| బట్టలు ఉతకడానికి | | | | |
| పాత్రలు కడగటానికి | | | | |
| నేలను తుడుచుటకు | | | | |
| మరుగుదొడ్లకు | | | | |
| ఇతర పనులకు | | | | |
| మొత్తం | | | | |




మీకిప్పుడు తెలిసిందా? ఒకరోజుకు మీరు ఎంత నీరు ఉపయోగిస్తారని.

మీ ఇంటిలో మొత్తం ఎంతమంది ఉన్నారు?

©KTBS Not to be republished





| ఇంటిలోని వారు | గ్లాసులలో | చెంబు/మగ్‌లలో | బిందెలలో | బకెట్లలో |
|---|---|---|---|---|
| నాకు | | | | |
| అమ్మకు | | | | |
| నాన్నకు | | | | |
| అన్న / అక్క | | | | |
| అవ్వ / తాత / ఇతరులు | | | | |
| మొత్తం | | | | |







©KTBS Not to be republished










## పాడి - ఆడండి

మోడం నుండి రాలుతావు బిందువన్నా
ప్రవహిస్తూ చేరెదవు కొలనన్నా
సాగరం నది చెరువులంతా
నీ మూలాలే అన్నా

త్రాగడానికా నీవే కావాలన్నా
వంకలు-వాగులకు రావన్నా
స్నానానికి నీరు వంటకు నీరు
నువ్వు లేకుంటే ఆకలితో నోరు ఎండుతుందన్నా

నువ్వు లేదంటే మేములేదన్నా
నిన్ను కాపాడెదమన్నా
హితంగా మితంగా వాడి నిన్ను కాపాడి
అందరి మెప్పు గెలిచెద మన్నా




©KTBS Not to be republished

## పాఠం - 5


# నీటి సంసారం

**ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,**


- నదులు, సముద్రాలలో నివసించు జీవులను గురిస్తారు.
- వర్షానికి సంబంధించినట్లుగా మొక్కలు- జంతువుల ప్రతిక్రియలు గమనిస్తారు.
- నదులు, వర్షపు నీటికి సంబంధించిన పాటలు, నృత్యం మొదలైన సాంస్కృతిక అభివ్యక్తులద్వారా విషయాన్ని వ్యక్తపరుస్తారు.
- ఋతువులకు అనుగుణంగా నీటి ప్రవాహంలో కలుగు మార్పులను గుర్తిస్తారు.




©KTBS Not to be republished





© KTBS Not to be republished




బిందువు బిందువై, వర్షమై భూమిపై నేను
పడుతాను. ఏరై, ఝరియై నదులను చేరుతాను.
నదులన్నీ సముద్రాన్ని చేరుతాయి. ఏరులో, నదిలో,
సముద్రంలో రకరకాలైన మొక్కలు,
ప్రాణులు జీవిస్తాయి.

**కార్యాచరణం :**

ఇక్కడ చూడండి నది చిత్రం. ఇక్కడున్న
ప్రాణులను గుర్తించండి. అక్కడిచ్చిన
ఖాళీ స్థలంలో రాయండి.



©KTBS
Not to be republished







**కార్యాచరణం :**

ఇక్కడున్న జంతువుల పేర్లను ఆయా చిత్రాల కింద రాయండి.

ఈ జంతువులను వాటి సరైన నివాస స్థలాలకు చేర్చడానికి, సంబంధించిన చదరాలలో రాయండి.




©KTBS
Not to be republished

|  నది | |  సముద్రం | |
|---|---|---|---|
| | | | |



మీరు చెరువు, నది లేక సముద్రం చూశారా? అక్కడ కనిపించు మొక్కలు-జంతువుల చిత్రాలను సేకరించండి. ఉపయోగించిన నోట్ పుస్తకంలో ఈ చిత్రాలు అతికించండి. వాటి పేర్లు రాయండి.



వర్షం వచ్చినప్పుడు చూడండి. నేలంతా పచ్చదనమో పచ్చదనం. మొక్కలు-చెట్లన్నీ సమృద్ధిగా పెరుగుతాయి. చెరువు, నదులన్నీ నిండి ప్రవహిస్తాయి అబ్బా!

అబ్బా! నీటిలో ఎన్ని మొక్కలు జంతువులు జీవిస్తున్నాయి.






©KTBS Not to be republished












**కార్యాచరణం :**

మీ ఊరిలో చెరువులు, నదులు ఉన్నాయి గదా? వాటిలో ఎంత నీరు ఉందో కింది పట్టికలో గుర్తు (✓) వేయండి.

| జల మూలాలు | వర్షా కాలం | | | చలికాలం | | | వేసవికాలం | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఎక్కువ | సాధారణం | తక్కువ | ఎక్కువ | సాధారణం | తక్కువ | ఎక్కువ | సాధారణం | తక్కువ |
| నది | | | | | | | | | |
| చెరువు | | | | | | | | | |
| కాలువ | | | | | | | | | |
| ఇతరం | | | | | | | | | |

©KTBS Not to be republished




**కార్యాచరణం :**

నది, చెరువు, బావుల నీటి మట్టం వేర్వేరు కాలాల్లో ఎందుకు మార్పు చెందుతుందో మీ పెద్దలను అడిగి తెలుసుకోండి.

పిల్లలూ... మొక్కలు, చెట్లు, జంతువులను వేర్వేరు కాలాల్లో గమనించారా?


అయ్యో... బిందువన్నా వేసవిలో నీరు తక్కువై చెట్లు వాడిపోయి ఉంటాయి. పక్షులు మరియు ఇతర జంతువులకు ఉల్లాసమే ఉండదు.






వర్షా కాలంలో వర్షం కురుస్తుంది, అందువల్ల చెరువులు నదులు నిండి ప్రవహిస్తాయి. వేసవి కాలంలో ఎండలు ఎక్కువ. వర్షం తక్కువ. నదులు,చెరువుల నీరు ఎండిపోతుంది.


ఔను బిందువన్నా... నువ్వు అందరికీ కావాలి. జంతువులకు కావలెను. మొక్కలకు కావలెను. మాకుకావలెను.





ఔనౌను... నేను అందరికీ కావలెను అని తెలుసుకున్నారు కదా.

©KTBS Not to be republished





**పాడుకుంటూ - ఆడండి**

అయ్యో అయ్యో వానబావా
పూల తోటకు నీరులేదు
రారా రారా వానబావా
అరటి తోటకు నీరులేదు


వానబావ వానబావ తొలకరి పలకరించు
భూమాతా భూమాతా సిరులు పండించు
ఊరంతా నీరులేక గొంతెండింది.
జగమంతా మూటగట్టి వలసవెళ్ళింది.
నీవెందుకు ముందుగా రాకూడదు
సంతోషాన్ని మాకు తేకూడదు
వానబావ తొలకరి పలకరించు
భూమాత సిరులు పండించు.


బిందువులుగా కురిసింది
వర్షం వర్షం
ఆడుతూ కునికింది పంటలు,
అన్నిచోట్ల కట్టింది కళ కళ
నిండుతూ సంతోషించింది
భూమి భూమి

©KTBS Not to be republished





©KTBS
Not to be republished



**కార్యాచరణం :**

వర్షం కురియునపుడు లేక తరువాత కింద ఇచ్చిన జీవులు ఆడటాన్ని అభినయించి చూపండి.

| | |
|---|---|
| కొబ్బరి చెట్టు | కప్ప |
| అరటి చెట్టు | చేప |
| గడ్డి | ఆవు |
| గుమ్మడితీగ | తాబేలు |
| వరిమొక్క | పక్షి |



సరే, పిల్లలూ... నేనింక ముందుకు వెళ్ళనా



బిందువన్నా... నువ్వు బయలు దేరేశావా?



ఔను, నేనింక వస్తాను. మీరు వర్షం గురించి చిన్న చిన్న కవిత్వాలు పెద్దలనుండి సేకరించి, వాటిని రాగయుక్తంగా పాడండి.

©KTBS Not to be republished

## పాఠం - 6

# ఆహార వైవిధ్యం

**ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,**

- ఆహారంలో గల వైవిధ్యాన్ని తెలుసుకుంటారు.
- తమ జిల్లాల్లో గల వివిధ రకాల ఆహారాలను పరిచయం చేసుకుంటారు.
- సస్యజన్య, ప్రాణిజన్య ఆహారాలను పట్టీ చేస్తారు.
- లింగం, వయస్సు, శారీరక కార్యాలకు అనుగుణంగా సేవించు (తిను) ఆహార ప్రమాణాన్ని గురిస్తారు.
- వన్యజంతువులు, పెంపుడు జంతువులు, ఇంట్లో కనబడు కీటకాలు మొదలైన వాటి ఆహారాలను గుర్తిస్తారు.

© KTBS Not to be republished

మీరు సేవించు వివిధ రకాల ఆహారాల గురించి ఇప్పటికే తెలుసుకున్నారు. ఈ కింది ప్రశ్నలకు జవాబులివ్వండి.

1. మీరు ప్రతిరోజు సేవించు 5 ఆహార పదార్థాలను కింద ఇచ్చిన స్థలంలో రాయండి.



_____________, _____________,
_____________, _____________,
_____________.

2. ఈ ఆహార పదార్థాలను ప్రతిరోజు ఎందుకు తింటారు? కింద ఇచ్చిన ఖాళీ స్థలంలో రాయండి.

_______________________________________________
_______________________________________________

3. మీరు పండుగలు లేదా విశేష దినాలలో తిను 5 ఆహార పదార్థాలను రాయండి.

________ ,________ ,________ ,________ ,________ .

4. మీకిష్టమైన 5 ఆహార పదార్థాలు రాయండి.

________ ,________ ,________ ,________ ,________ .

5. అవి మీకు ఎందుకు ఇష్టం?

______________________________________________

______________________________________________

6. మీరు ఇష్టపడని 5 ఆహార పదార్థాలు ఏవి?

________ ,________ ,________ ,________ ,________ .

7. వాటిని మీరెందుకు ఇష్టపడటం లేదు?

______________________________________________

______________________________________________

మీ జవాబులను స్నేహితుల జవాబులతో పోల్చండి. మీ ఇద్దరి జవాబులు ఒకటిగానే ఉన్నాయా? లేనట్లయితే ఎందుకు? ఆలోచించి రాయండి.

______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

©KTBS Not to be republished

**కార్యాచరణం :** మీ ప్రాంతంలో ఎక్కువగా పండించు ఆహార పదార్థాలను పట్టీ చేయండి.

| | |
|---|---|
| ____________ | ____________ |
| ____________ | ____________ |
| ____________ | ____________ |
| ____________ | ____________ |

**చదివి-తెలుసుకోండి**

- ప్రతియొక్కరి ఆహార విధానం వేర్వేరుగా ఉంటుంది. అలాగే వివిధ ప్రాంతాల ప్రజల ఆహార విధానం కూడా భిన్నంగా ఉంటుంది.
- రుచి, పద్ధతికి అనుగుణంగా మరియు ఆయా ఊరిలో లేదా ప్రాంతంలో ఎక్కువగా లభించు ఆహారాన్నే మనం సేవిస్తాం.

ఉదాహరణకు, జొన్నలు ఎక్కువగా పండించు ప్రాంతంలో ప్రజలు జొన్నలు ఎక్కువగా తింటారు. సముద్ర తీరంలో నివసించు ప్రజలు సముద్రపు చేపలను ఎక్కువగా తింటారు. కావున ప్రతియొక్కరి ఆహార విధానంలో వ్యత్యాసం కనబడుతుంది.

మనకు ఆహారం ఎందుకు కావాలో మీకు ఇదివరకే తెలిసింది. కింది చిత్రాలలో ఆహారం యొక్క వివిధ అవసరాలను చూపబడ్డాయి. చిత్రాలను గమనించండి.







©KTBS Not to be republished

ఏ ఆహార పదార్థాలు మనకు శక్తిని సమకూర్చుతాయి? ఏ ఆహారం మన పెరుగుదలకు సహకరిస్తుంది? మనం ఆరోగ్యవంతులుగా ఉండటానికి ఏ ఆహారపదార్థాలు అవసరమో? కింది చిత్రాలనుండి తెలుసుకోండి.

<table>
<tr>
<td>




**శక్తి ప్రధాన ఆహార పదార్థాలు**

బియ్యం, రాగులు, జొన్నలు, గోధుమలు, కొర్రలు, సజ్జలు, నూనె, నెయ్యి, చక్కెర, బెల్లం, మాంసం మొదలగునవి మనకు శక్తినిస్తాయి.

</td>
<td>




**పెరుగుదలకు ప్రధానమైన ఆహారపదార్థాలు**

కందులు, అనప, ఉద్దులు మొదలైన పప్పుదినుసులు, పాలు, గ్రుడ్లు మొదలైనవి మనపెరుగుదలకు సహాయపడుతాయి.

</td>
</tr>
</table>

**మీకు తెలసిన ఇతర పప్పు దినుసుల పేర్లను రాయండి.**

______________ ______________

______________ ______________

______________ ______________

______________ ______________

______________ ______________

© KTBS Not to be republished




**ఆరోగ్యాన్ని కాపాడు ఆహార పదార్థాలు**

కూరగాయలు, పండ్లను ఎక్కువగా సేవిస్తే రోగాలను అరికట్టవచ్చును.

### చదివి-తెలుసుకోండి

- పచ్చి కూరగాయలు మొలక కట్టిన గింజలు, తాజా పండ్లు మన ఆరోగ్యాన్ని కాపాడుతాయి.
- ఆరోగ్యంగా ఉండటానికి ప్రతిరోజు నీరు ఎక్కువగా త్రాగాలి.

నిన్న మీరు సేవించిన ఆహారాలను కింద ఇచ్చిన పళ్ళెంలో రాయండి.



మీ పళ్ళెంలో, మీ స్నేహితుల పళ్ళెంలో గల ఆహారపదార్థాలను పట్టిక తయారు చేయండి.

________, ________, ________, ________, ________,


________, ________, ________, ________, ________.

©KTBS Not to be republished


ఈ ఆహారాలను తయారు చేయడానికి ఉపయోగించిన, ఆహార మూల పదార్థాలు రాయండి:

| ఆహారం | ఆహారపు మూల పదార్థం |
|---|---|
| ఉదా : రొట్టె | రాగులు/బియ్యం/జొన్నలు/గోధుమలు |
| 1. ________ | ________________ |
| 2. ________ | ________________ |
| 3. ________ | ________________ |
| 4. ________ | ________________ |
| 5. ________ | ________________ |
| 6. ________ | ________________ |
| 7. ________ | ________________ |
| 8. ________ | ________________ |
| 9. ________ | ________________ |
| 10. ________ | ________________ |

**కార్యాచరణం :** మీరు తయారు చేసిన పట్టీని మరొకసారి గమనించండి, దీనివల్ల సహాయం పొంది ఇక్కడ వదిలిన ఖాళీ స్థలాన్ని నింపండి.





©KTBS Not to be republished




**కార్యాచరణం :** పట్టీ చేసిన ఆహార పదార్థాలు ఎక్కడినుండి వస్తాయో మీకు తెలిసింది. ఉదాహరణకు బియ్యం, వరి మొక్కలనుండి వస్తుంది.

ఈ ఆహారపదార్థాలను మొక్కలమూలం, జంతువుల మూలం అని వేరుపరచి రాయండి.

**మొక్కలమూలం** **జంతువులమూలం**



©KTBS Not to be republished

**ఆట-ఆడండి**

ఆహార పదార్థాల పేర్లుగల చిన్న చిన్న బిళ్ళలను స్నేహితులతో కలిసి తయారు చేయండి. రెండు అట్ట డబ్బాలను తీసుకోండి. ఒక డబ్బా పైన మీకిష్టమైన జంతువు చిత్రం అతికించండి. మరొక డబ్బాపైన మీకిష్టమైన మొక్క చిత్రం అతికించండి.

అందరూ బిళ్ళలను పంచుకోండి. వారి వారికి దొరికిన ఆహార బిళ్ళలను సరియైన డబ్బాలో వేయండి.

మీరు మీకంటే చిన్నవారు, మీకంటే పెద్దవారు సేవించు ఆహార పరిమాణాన్ని గమనించండి.

**కార్యాచరణం :**

మధ్యాహ్నం భోజన సమయంలో మీ పాఠశాలలోని వివిధ తరగతి పిల్లలు భోజనం చేయడాన్ని గమనించండి. మీరేమి గమనించారో దాన్ని కింద రాయండి.

**చదివి-తెలుసుకోండి**

ప్రజలు వయస్సుకు తగినట్లు ఆహారాన్ని సేవిస్తారు. వాళ్ళు చేయు పనికి తగినట్లు ఆహారాన్ని సేవిస్తారు, ఒకే వయస్సుగల మగపిల్లలు/ఆడపిల్లలు తిను ఆహార పరిమాణం వేర్వేరుగా ఉంటుంది.

©KTBS Not to be republished

• చిన్న బిడ్డకు ఇచ్చు ఆహారమేమిటి?

___________________________



పాలు చిన్న పిల్లల ప్రముఖమైన మరియు సంపూర్ణ ఆహారం.

• మీరు పాలు మాత్రం త్రాగి ఉండగలరా?

___________________________

మీలాగే జంతువులకూ ఆహారం కావాలని వెనుకటి పాఠంలో తెలుసు కొన్నారు. కింద ఇవ్వబడిన జంతువుల ఆహారం రాయండి.

| జంతువుల పేర్లు | | ఆహారం |
|---|---|---|
| 1. | కుక్క | ______________ |
| 2. | పిల్లి | ______________ |
| 3. | ఆవు | ______________ |
| 4. | కోతి | ______________ |
| 5. | కోడి | ______________ |
| 6. | పందికుక్క | ______________ |
| 7. | దోమ | ______________ |
| 8. | బల్లి | ______________ |
| 9. | ఎలుగు బంటి | ______________ |
| 10. | పులి | ______________ |

©KTBS Not to be republished

11. డేగ ______________


12. పాము ______________

13. చేప ______________

14. జింక ______________

15. కప్ప ______________

16. అడవి ఎనుము ______________




ఆవు, దూడ తినెడి ఆహార పరిమాణాన్ని గమనించండి. ఇలాగే ఇతర ప్రాణులు సేవించు ఆహారం, వాటి పరిమాణాన్ని గమనించండి.

మీకు తెలిసిన పెంపుడు జంతువుల పేర్లు రాసి, వాటికిచ్చే ఆహారం రాయండి.


| **జంతువుల పేర్లు** | **ఇచ్చెడి ఆహారం** |
|---|---|
| 1. ______________ | ______________ |
| 2. ______________ | ______________ |
| 3. ______________ | ______________ |
| 4. ______________ | ______________ |
| 5. ______________ | ______________ |

© TTPS Not to be republished

**ఆట-ఆడండి**



ఉపాధ్యాయుల సహాయంతో మీ స్నేహితుడు, స్నేహితురాలితో కలిసి ఆటమైదానానికి వెళ్ళి వృత్తాకారంలో నిలబడండి. అందరూ ఉపాధ్యాయుల నుండి జంతువుల చిత్రాలుగల, మరియు వాటి ఆహారం చిత్రాలుగల కార్డ్‌లను తీసుకోండి. వాటిని పిన్ సహాయంతో మీ చొక్కాలకు వేసుకోండి. ఉపాధ్యాయులు ''చుట్టండి'' అన్నప్పుడు వృత్తాకారంలో చుట్టుతూ ఉండండి. ''నిలబడండి'' అన్నప్పుడు జంతువు చిత్రంగలవారు దాని ఆహారం చిత్రంగల వారి దగ్గర నిలబడాలి. తప్పు చేసిన వారు ఆటనుండి బయటికి వెళ్ళాలి. మిగిలిన వారు ఆటను కొనసాగించవచ్చు.




©KTBS Not to be republished

## చదవండి-తెలుసుకోండి

- మొక్కలు మరియు వాటినుండి లభించు పదార్థాలను తిను ప్రాణులు శాఖాహారులు.
- ప్రాణులు మరియు వాటినుండి లభించు పదార్థాలను తిను ప్రాణులు మాంసాహారులు.
- మొక్కలు, ప్రాణులు మరియు వాటినుండి లభించు పదార్థాలను తిను ప్రాణులు మిశ్రమాహారులు.

**కార్యాచరణం :** ఇక్కడ ఒక సమస్య ఉంది. జంతువుల మరియు వాటి ఆహారాన్ని దారంతో కట్టబడింది. ఈ దారాలు బాగా చిక్కుకోవడంవల్ల జంతువులకు వాటి ఆహారాన్ని వెతుక్కోవడానికి కష్టమగుచున్నది. మీరు వెతికివ్వగలరా?



©KTBS Not to be republished

**కార్యాచరణం :** ఇక్కడ కొన్ని జంతువుల చిత్రాలు ఉన్నాయి జంతువుల మధ్యలో 3 సంచులు ఉన్నాయి. జంతువులను వాటి ఆహారం ఆధారంగా వర్గీకరించి, తరువాత వాటికి సంబంధించిన సంచికి గీత గీయండి.




©KTBS
Not to be republished

# పాఠం - 7

# వంటగది

**ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,**

- ఆహారం తయారు చేయడంలో ఉపయోగించు వివిధ పరికరాలు ఇంధనాలను గుర్తిస్తారు.
- ఆహారం తయారు చేయడంలో కుటుంబ సభ్యుల పాత్ర గుర్తిస్తారు.

జీవులన్నింటికి ఆహారం కావాలి, ఆహారంలో అనేక రకాలు ఉన్నాయి. వివిధ ప్రాంతాల ప్రజలు వివిధ ఆహార పద్ధతులు అనుసరిస్తారని మీరు వెనుకటి పాఠంలోనే నేర్చుకున్నారు. ఇప్పుడు మీ ఇంటిలో ఆహారాన్ని ఎలా తయారు చేస్తారో తెలుసుకుందాం.

- మీ ఇంటిలో ఎవరెవరు వంటచేయడానికి సహకరిస్తారు.?

______________________________

______________________________

______________________________

- వంట చేయడానికి మీరు ఎలా సహాయం చేస్తారు?

______________________________

______________________________

______________________________

- మీ ఇంటిలో వంట చేయడానికి ఉపయోగించు 5 వస్తువులను రాయండి.

__________, __________, __________,

__________, __________ .

©KTBS Not to be republished

కింది చిత్రంలో రాము, అతని అక్క, తండ్రి మరియు తల్లి కలిసి వంట చేస్తున్నారు. చిత్రం సహాయంతో ప్రశ్నలకు సమాధానాలివ్వండి.



- వీరు ఏ పనులు చేస్తున్నారు?

తల్లి ______________ తండ్రి ______________

రాము ______________ అక్క ______________

- పై చిత్రంలో కనబడు వస్తువుల పేర్లు రాయండి.

________, ________, ________, ________, ________,

________, ________, ________, ________, ________ .

- ఆహారం తయారు చేయడంలో ఉపయోగించు వివిధ రకాల పరికరాలపట్టీ ఇవ్వబడింది. చిత్రంలో కనబడు పరికరాలకు (✓) గుర్తు వేయండి.

| | | |
|---|---|---|
| గ్లాసు | చమచ | నీటిచెంబు |
| స్టీల్ పాత్ర | తట్ట | గాజు పాత్ర |
| నీటి డ్రమ్ | కుండ | బిందె |
| గ్యాస్ స్టౌవ్ | కత్తి | బొగ్గుల పొయ్యి |
| కుక్కర్ | గరిట | కాయగూరలను కోయు పలక |
| కట్టెల పొయ్యి | పట్టకారు | కిరసనాయిల స్టౌవ్ |
| చపాతి పలక | పిండిని కలిపేకర్ర | రుద్దుడి కర్ర [చపాతి కర్ర] |

©KTBS Not to be republished

**మీ ఇంటిలో ఆహారం తయారు చేయడానికి ఏ ఏ పరికరాలను ఉపయోగిస్తారు? అన్నింటినీ పట్టీ చేయండి.**

________, ________, ________, ________.

________, ________, ________, ________.

________, ________, ________, ________.

________, ________, ________, ________.

**కార్యాచరణం :**


- మీరేమి సహాయం చేశారు?

**1. చల్లటి పానకం తయారు చేయడానికి.**



| అన్న | చెల్లెలు | నేను |
|---|---|---|
| నిమ్మపండు కోశాడు | నీరు చక్కెర తెచ్చింది | |

**2. వేడి వేడి చపాతి చేయడానికి.**



| నేను | నాన్న | అమ్మ |
|---|---|---|
| | గోధుమ పిండిని నీటిలో కలిపి, ఉండలుగా చేశారు. | పిండిని ఒత్తి చపాతి చేసింది. |

| అక్క | మేమందరం |
|---|---|
| బాణలిపై వేసి చపాతి కాల్చింది. | అందరూ కలసి చపాతి తిన్నాం. |

**3. అన్నం చేయడానికి.**



| అవ్వ | నేను | అక్క |
|---|---|---|
| బియ్యాన్ని పాత్రలో వేసింది. | | బియ్యంలో నీరు కలిపి పొయ్యి మీద పెట్టి అన్నం చేసింది. |

©KTBS Not to be republished

- నువ్వు ఉడికించకుండా ఉండే ఆహారాన్ని తిన్నావా?

- ఉడికించకుండా తినగల 3 ఆహార పదార్థాలను సూచించండి.
(కిందటి తరగతిలో నేర్చుకున్న అంశాలను జ్ఞాపకం తెచ్చుకోండి.


- మీ స్నేహితురాలు లత "పెసరపప్పు కోసంబరి (వడపప్పు)"
తయారు చేయు విధానం పరిచయం చేస్తున్నది. చూడండి.

| | | | | |
|---|---|---|---|---|
| పెసరపప్పును నీటిలో కొద్దిసేపు నాన బెట్టండి. | → | క్యారెట్‌ను తురమండి. | → | మిరపకాయ, కొత్తమీరను సన్నగా తరగండి. |
| బాగా నానిన పేసరపప్పులోఅన్నీ కలిపి,కొంచెం కొబ్బరి తురుమును వేయండి. | → | కొంచెం నూనెవేడి చేసి అందులో ఆవాలు, కరివేపాకు వేసి పోపు తయారు చేసుకోండి. | → | పోపును పై మిశ్రమానికి వేయండి నిమ్మపండు రసం కొద్దిగా వేయండి. |
| అవసరానికి తగినంత ఉప్పును వేయండి. | → | అన్నింటినీ బాగా కలపండి. | → | మీ స్నేహితులతో కలసి తినండి. |

©KTBS Not to be republished

**కార్యాచరణం :**

మీకు తెలిసిన ఏదైనా ఆహారం తయారు చేయు విధానం కింద రాయండి.



**కార్యాచరణం :**

కింది చిత్రంలో ఇచ్చిన చుక్కలను కలిపి, రంగు వేయండి. ఇక్కడ కనబడు పాత్రల పేర్లను కింద పట్టికలో రాయండి.



1. ____________
2. ____________
3. ____________
4. ____________
5. ____________
6. ____________
7. ____________

©KTBS Not to be republished


కింద చిత్రంలోగల పాత్రలలో ఏఏ ఆహారం తయారు చేయ వచ్చునో రాయండి.




________ ________ ________




________ ________ ________




________ ________ ________



________ ________ ________



________ ________ ________




________ ________ ________





©KTBS
Not to be republished

**కింద చూపించిన పొయ్యి చిత్రాలు వేట సహాయంతో మండుతున్నది?**

____________________    ____________________

____________________    ____________________

కట్టెలు, కిరసనాయిలు, విద్యుత్, గ్యాస్ ఇవన్నీ ఇంధనాలు. ఆహారం ఉడికించడానికి ఇంధనాలు కావాలి.

మీ ఇంట్లో వంటచేయడానికి ఉపయోగించు ఇంధనాలు ఏవి?

________________________________________

వంట చేయడానికి ఉపయోగించు వేరె ఏ ఇంధనాలు మీకు తెలుసు?

________________________________________


కట్టెలు, పిడకలు, కిరసనాయిలు, విద్యుత్, గ్యాస్, గోబర్ గ్యాస్, బొగ్గులు ఇవన్నీ వంట చేయడానికి ఉపయోగించు వివిధరకాల ఇంధనాలు.

© KTBS Not to be republished

**కార్యాచరణం :**

ప్రతి ఇంధనాన్ని మండించడానికి విశిష్టమైన పొయ్యిలు ఉన్నాయి. కింద ఇచ్చిన చిత్రాలు గమనించండి. తరువాత కింద చూపిన విధంగా గురుతుచేయండి.

కింద సూచించిన విధంగా గుర్తు వేయండి.



© KTBS Not to be republished

- **మీ ఇంటిలో వంట చేయడానికి ఉపయోగించు పొయ్యికి ‘O’ గుర్తు వేయండి.**
- **మీ స్నేహితుడు / స్నేహితురాలి ఇంట్లో ఉపయోగించు పొయ్యికి ‘☐’ గుర్తు వేయండి.**
- **మీరు చూసిన పొయ్యి / సాధనాలకు △ గుర్తు వేయండి.**

**కార్యాచరణం :**

కింది పొయ్యిలలో ఉపయోగించు ఇంధనాల పేర్లు రాయండి.



________________




________________



________________




________________



________________



________________



________________

©KTBS Not to be republished

# పాఠం - 8

# ఇల్లు కడదాం

**ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,**

- వివిధ రకాల ఇండ్లను గుర్తిస్తారు.
- ఇల్లు కట్టడానికి ఉపయోగించు వస్తువులను పరిచయం చేసుకుంటారు.

మీ ఇంటి పరిచయం మీకు ఉంది. మీరు వివిధ రకాల ఇండ్లను మీ ఊరిలో చూసి ఉండవచ్చు. కొన్నింటిని ఈ కింది చిత్రంలో చూపబడింది. వీటిని గుర్తించండి. కింద ఇవ్వబడిన స్థలంలో ఆ ఇంటి పేరు రాయండి.

© KTBS Not to be republished



________________



________________



________________





________________



________________

________________



________________

**కార్యాచరణం :**

చిత్రంలో మీరు పేర్లు రాసిన ఇండ్లను కట్టడానికి ఏ వస్తువులను ఉపయోగిస్తారు? మీ స్నేహితులతో కలిసి ఒక పట్టిక తయారు చేయండి.

| ఇల్లు రకం | ఉపయోగించు వస్తువులు | | | |
|---|---|---|---|---|
| 1. ________ | ________ | ________ | ________ | ________ |
| 2. ________ | ________ | ________ | ________ | ________ |
| 3. ________ | ________ | ________ | ________ | ________ |
| 5. ________ | ________ | ________ | ________ | ________ |
| 6. ________ | ________ | ________ | ________ | ________ |
| 7. ________ | ________ | ________ | ________ | ________ |

©KTBS Not to be republished

**చేసి-చూడండి**

మీ స్నేహితులతో మీ ఊరిలోగల వివిధరకాల ఇండ్లను సందర్శించండి. అక్కడ ఉపయోగించిన వస్తువులను చూడండి. కడుతున్న ఇండ్లను చూడండి. అక్కడ ఉపయోగిస్తున్న వస్తువులను గమనించండి.

ఇండ్లను ఎలా నిర్మిస్తారు? మీ మాటలలో వివరించండి.

______________________________________


______________________________________

______________________________________

______________________________________

______________________________________


**కింద వివిధ రకాల ఇళ్ల చిత్రాలు ఉన్నాయి. పక్కలో దాని గురించిన వివరణ ఉంది. వదలి పెట్టిన వివరణను మీరు పూరించండి.**




నేను గుడారం (టెంట్). నేను వేరె ఇండ్లల్లాగా శాశ్వతమైన ఇల్లును కాదు. నాలో కొద్ది రోజులు ఉండవచ్చు అంతే! నన్ను నిర్మించడానికి ________, ________ ________ ________ ________ వస్తువులు చాలు. నన్ను ఒకచోట నుండి మరొక చోటికి సాగించడం కూడా సులభం.



నన్ను కట్టడానికి ఎక్కువ వస్తువులు అవసరం లేదు నా నిర్మాణానికి ________, ________, ________, ________, ________ ఉంటే చాలు, నేను చాలా సరళమైనదాన్ని.




నా పైకప్పును పెంకులతో కట్టుతారు. నన్ను కట్టడానికి కావలసిన వస్తువులు ________, ________, ________, ________, ________, ________, ________, ________, ________.



________

నా పైకప్పు మందంగా ఉంటుంది. వేసవిలో చల్లదనం, చలకాలంలో వెచ్చగా ఉంటుంది. ఎందుకో తెలుసా? నా పైకప్పును ________, ________, ________, ________, ________, లతో నిర్మిస్తారు.

©KTBS Not to be republished



ఇదిగో చూడండి నా మిద్దె! ఎంత బాగుంది. నేను వేడి, వర్షం, గాలిని తట్టుకోగలను. అందువల్ల ఎక్కువ మంది నన్నే ఇష్టపడుతారు. నన్ను కట్టడానికి కావలసిన వస్తువులను పట్టీ చేసి చూడండి.

గోడ ______, ______, ______, ______, ______,

తలుపు ______, ______, ______, ______, ______,

కిటకి ______, ______, ______, ______, ______,

పైకప్పు ______, ______, ______, ______, ______,

నేల ______, ______, ______, ______, ______,

**పాడి-ఆడండి**

**నిర్మించడానికి సులభం టెంటిల్లు**
**కట్టడానికి సులభం గడ్డిల్లు**
**ఎఱ్ఱటి కప్పు పెంకుటిల్లు**
**మందపు పైకప్పు చేయు ఇల్లు**
**సిమెంట్, ఇనుము కట్టినిల్లు**
**చూడటానికి చాలా అందమైన ఇల్లు**



©KTBS Not to be republished


# పాఠం - 9

# అందమైన ఇల్లు

**ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,**

- ఉత్తమ ఇంటి లక్షణాలను గుర్తిస్తారు.
- వివిధ సంస్కృతులకనుగుణంగా ఇంటి అలంకార విధానాలను తెలుసుకుంటారు.






ఒకరు తన ఇల్లు భద్రంగా ఉండవలెననుకొన్నాడు. ఇటుకలు, ఉక్కుతో మేడను కట్టాడు. తరువాత లోనికి వెళ్ళి చూశాడు, లోపల చాలా చీకటిగా నుంది, గాలి కూడా లేదు. సరే, గాలి, వెలుగు కావాలి కదా అనుకొని, తెస్తే పోయిందను కొని ఒక గంప తీసుకొని ఎండలో నిలబడ్డాడు. కొద్ది సేపు అయిన తరువాత లోపలికి వెళ్ళి పోశాడు. ఇలా చేస్తూనే ఉన్నాడు. అయినా గాలి, వెలుగు నిండనేలేదు. దారిలో పోయె ఇంకొకతడు అతనిని చూసి నవ్వాడు... ఇంటికి గాలి వెలుగు రావడానికి సహాయం చేశాడు. దారిలో పోయేవాడు ఇంటికి గాలి వెలుగు రావడానికి ఏం చేసియుండవచ్చు? మీ మాటలలో వివరించండి.

©KTBS Not to be republished

ఉత్తమ ఇంటి లక్షణాలు తెలుసుకొని రాయండి.

మీకు ఏ ఇంటిలో ఉండడానికి ఇష్టం? ఎందుకు? ఇవ్వబడిన స్థలంలో రాయండి.



©KTBS Not to be republished

## చదివి-తెలుసుకోండి

**ఉత్తమమైన ఇల్లు ఇలా ఉండాలి.**

1. మనకు అవసరమైన గాలి, వెలుగు నివ్వాలి దానికోసం పెద్దపెద్ద కిటికీలు, తలుపు ఉండాలి.
2. ఇంటిచుట్టూ కావలసినంత స్థలం ఉండాలి. ఈ స్థలంలో తోటను పెంచియుండాలి.
3. దొంగలు లోపల దూరకుండా ఇల్లు సురక్షితంగా ఉండాలి. అంటే కిటికీలు, తలుపులు భద్రంగా ఉండాలి.
4. ఇంటిలో క్రిమి, కీటకాల బెడద తప్పించుటకు ఇంటిని ప్రతి రోజు శుభ్రంగా ఊడ్చి, తుడిచి, శుభ్రంగా ఉంచుకోవాలి.
5. వర్షపు నీరు కారకుండా, పాములు, ఎలుకలు మొదలైన జంతువులు లోపలికి దూరకుండా ఇంటిలో, పై కప్పులో రంధ్రాలు ఉండరాదు.
6. ఇంటి చుట్టూ చెత్త వేయరాదు. అప్పుడప్పుడు ఊడ్చి శుభ్రంగా ఉంచుకోవాలి. చెత్తను వేరుపరచి, చెత్త బుట్టిలో వేయాలి. చెత్త బుట్టిలోగల చెత్తను ప్రతిరోజు వీధిలోగల చెత్త తొట్టిలో లేక ఇంటినుండి దూరంగా దిబ్బలో వేయాలి. నగరప్రాంతాలలో పౌరకార్మికుల వద్ద ఇవ్వాలి.
7. ఇంటి చుట్టుప్రక్కల, మురికికాలువలో నీరు నిలవకుండా చూసుకోవాలి. ఇంటి చుట్టూ దిబ్బ, మురికి గుంటలు లేకుండా చూసుకోవాలి.

- మీ ఇంటిలో ఏ రకపు చెత్త ఏర్పడుతుంది?

_______, _______, _______, _______, _______.

- ఇంటిలోని వివిధ రకాల చెత్తను ఎక్కడ వేస్తారు?

_______, _______, _______, _______, _______.

- మీ పాఠశాలను ఎలా శుభ్రం చేస్తారు?

_______________________________________

_______________________________________

© KTBS Not to be republished

• మీ పాఠశాలలో ఏర్పడు చెత్త ఏది?

---

---

• పాఠశాలలోని చెత్తను ఎక్కడ వేస్తారు?

---

---

మూడవ తరగతిలోగల ప్రియా ఇల్లు చాలా శుభ్రంగా ఉంది. ఎక్కడా చెత్త లేదు. తను చాలా అందంగా ముగ్గువేస్తుంది. ఇంటిముందు రోజూ తనే వేర్వేరు రకాల ముగ్గులు వేస్తుంది. పండుగ రోజుల్లో ముగ్గుకు రంగులు వేసి ఆకర్షణీయంగా కనబడునట్లు చేస్తుంది. సెలవుల్లో పూల కూజాలలో పువ్వులను ఉంచుతుంది. పండుగ రోజులలో తోరణాలను కట్టుతుంది. ఇంటిలోపల అక్కడక్కడ అందమైన బొమ్మలను పెట్టింది. ఇంటిలోని వస్తువులను వాటి వాటి స్థలాల్లో జోడించింది. ఆమె ఇల్లు చాలా శుభ్రంగా ఉంది. ఎక్కడా చెత్త లేదు. ఆమె ఇల్లు చాలా అందంగా ఉంది. ప్రియాకు ఇంటిని అలంకరించడం చాలా ఇష్టమైన పని.



©KTBS Not to be republished

మీ ఇంటి అలంకారాన్ని గురించి 4 వాక్యాలలో రాయండి.

మీ ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడానికి పెద్దలకు మీరు ఎలా సహాయపడతారు?




**కార్యాచరణం :**

- మీ స్నేహితుల ఇండ్లకు వెళ్ళి, వారి ఇంటి అలంకారాన్ని గమనించండి.
- పండుగలు లేదా విశేష దినాలలో మీరు, మీ స్నేహితులు ఇంటిని ఎలా అలంకరిస్తారు? వివరించండి.

©KTBS Not to be republished

**కార్యాచరణం :**

కింది చిత్రాలను గమనించండి. ఇక్కడ కనబడు ఇళ్ళ అలంకార విశిష్టతను తెల్పండి.



**కార్యాచరణం :**

ఇదొక ఇంటిని అలంకరించు వస్తువులు అమ్మెడి అంగడి. ఈ అంగడిలో మీకు కావలసిన వస్తువులకు (✓) గుర్తు వేయండి.



గృహాలంకార వస్తువుల అంగడి

©KTBS Not to be republished

- ఇంటిని అలంకరించడానికి ఉపయోగించు వస్తువుల పట్టిక తయారు చేయండి.


________, ________, ________, ________.

________, ________, ________, ________.

________, ________, ________, ________.

________, ________, ________, ________.

- చిత్రంలో గల ఇంటికి అలంకారం చేయండి.



©KTBS Not to be republished

**చేసి-చూడండి**

మీ స్నేహితులతో కలిసి, మీరు ఇష్టపడు ఇంటి మాదరిని మట్టి, అట్ట, బెండు వీటిలో సులభంగా దొరుకు ఏదైనా వస్తువుతో తయారు చేయండి. తరువాత అందరూ కలసి ఇంటిని అలంకరించండి.


## పాఠం - 10

# మన జ్ఞానేంద్రియాలు

**ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,**

- శరీర భాగాలైన జ్ఞానేంద్రియాలను గుర్తించగలరు మరియు వాటి పనులను తెలుసుకుంటారు.
- జ్ఞానేంద్రియాల శుభ్రత, రక్షణా విధానాలను తెలుసుకుంటారు.

మూడవ తరగతి ఉపాధ్యాయుడు ఆరోజు సెలవు. తరగతి గదిలో అరుపులో అరుపులు. అరుపులు నిలుపుటకు వేరే ఉపాధ్యాయుడు తరగతికి వచ్చారు. శరీర భాగాలను గుర్తించమని పిల్లలకు చెప్పారు మీరు కూడా శరీర భాగాలను రెండవ తరగతిలో తెలుసుకొన్నారు. ఇప్పుడు కింది చిత్రంలో శరీర భాగాలను గుర్తించి, పిల్లలకు సహాయం చేయండి.



©KTBS Not to be republished

శరీర భాగాలను గుర్తించారు కదా? ఇప్పుడు ఒక చోట మౌనంగా కూర్చోండి. మీ అనుభవంలోనికి వచ్చిన విషయాలను కింద పట్టీ చేయండి.

**ఉదాహరణం** : పూల సువాసన, బస్సు శబ్దం, పెరటి తోట దృశ్యం.

________________________________________

________________________________________


ఇవన్నీ మీ దృష్టికి ఎలా వచ్చాయి? ఏ అవయవాల సహాయంతో ఈ విషయాలు మీ అనుభవానికి వచ్చాయి. ఇవ్వబడిన స్థలంలో రాయండి.

________________________________________

________________________________________

**కన్ను :**

కొంతమంది పిల్లలు కన్నుకు గుడ్డ కట్టుకొని దాగుడు మూతలు ఆడుతుంటారు. ఇలా ఆడుతూ చిన్నపాప చిత్రా కంటికి బట్ట/గుడ్డ కట్టారు. ఆ అమ్మాయి అరిచింది నాకు కనబడటంలేదు. నేను ఎలా వెతకను?



చిత్రాకు ఎందుకు ఏమి కనబడటం లేదు?

______________________________

______________________________

కంటికి గుడ్డ కట్టుకొని నీ స్నేహితులను లేక వస్తువులను గుర్తించండి. మీకు కలుగు అనుభవాలను స్నేహితులతో పంచుకోండి.

**చదివి-తెలుసుకోండి**

- కళ్ళు చుట్టూగల పరిసరాన్ని చూడటానికి సహాయపడుతాయి.
- పరిసరంలోగల వస్తువుల పరిమాణం, ఆకారం, రంగు మరియు వాటికిగల దూరం వీటన్నింటిని గుర్తించడానికి సహాయం చేస్తాయి.

©KTBS Not to be republished

మంజునాథ్ పాఠశాలకు వస్తున్నప్పుడు దుమ్ము కంటిలో పడింది. అతను కంటిని రుద్దినాడు. కన్ను ఎరుపై నీరు కారింది. విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు అతనిని వైద్యుని దగ్గరికి తీసుకెళ్ళారు. వైద్యుడు వెంటనే చికిత్స చేశారు. దీనికి తోడు కన్ను గురించి వివరించారు. "కన్ను సూక్ష్మ అవయవం కంటిలో దుమ్ము, కీటకాలు లాంటి వస్తువులు పడినప్పుడు కంటిని రుద్దరాదు. కంటికి ఇబ్బంది కల్గుతుంది కంటిని పరిశుభ్రమైన నీటిలో కడగాలి. లేదా వైద్యుని దగ్గరికి పోవాలి. కంటి రక్షణ గుర్తించి జాగ్రత్త వహించాలి."

| మీరు మీ కంటి రక్షణ గురించి జాగ్రత్త వహించండి. |
| --- |

**కింది చిత్రాలలో సరియైన వాటికి (✓) గుర్తు తప్పైన వాటికి (x) గుర్తు వేయండి.**













పై చిత్రాలనుండి మీరేమి తెలుసుకొన్నారో స్నేహితులతో చర్చించండి.

© KTBS Not to be republished

**చెవి :**

మీ స్నేహితుల కంటికి బట్ట కట్టండి. వివిధ రకాల శబ్ధాలను చేయండి. గంట శబ్దం, పక్షి కూత, ఈల (పీపీ) శబ్దం మొదలగునవి. ఈ ధ్వనులు ఏవో వినండి. అలాగే ఇతర శబ్ధాలను గుర్తించమని తెల్పండి. అవి ఏ శబ్దం. ఏ దిక్కునుండి వస్తున్నదో వాళ్ళు చెప్పనీయండి.

**చదివి-తెలుసుకోండి**

- చెవి ధ్వనులను /శబ్దాన్ని వినడానికి ఉపయోగించు అవయవం.
- చెవి సహాయంతో మనము వివిధ శబ్దాలను గుర్తించగలం.



ఒక టపాకాయ డం! అని ప్రేలింది. భయపడ్డ టామీ టపాకాయ పగులు దిక్కుకు పరుగెత్తింది. ఆ ప్రేలుడు శబ్దానికి టామీ చెవికి దెబ్బతగిలింది. చందన పెంపుడు కుక్కే టామి. చందన టామీని వెంటనే, వైద్యుని దగ్గరికి తీసుకు వెళ్ళింది. అప్పుడు వైద్యుడు చికిత్స చేసి, టామీ చెవిని సరి చేశారు. చెవి రక్షణ గురించి అక్కడున్న చిత్రపటాన్ని చందనాకు చూపించారు.

**చెవి రక్షణ**








x ✓ ✓

పై చిత్రాలను మీరు గమనించండి. తప్పు లేక సరి గుర్తును ఎందుకు వేశారో చెప్పండి.

©KTBS Not to be republished

## ముక్కు :



బాగా వాసన వచ్చు ఏదైనా ఒక పువ్వు లేక ఆకును కొద్దిగా రుద్ది చేతిలో మూసి పెట్టుకోండి. ఎక్కువ వాసన నివ్వగల సంపంగిపువ్వు, మల్లెపువ్వు, తులసి, కరివేపాకు, నీలగిరి ఆకులైతే ఉత్తమం. మీ చేతిని స్నేహితుల దగ్గరికి తీసుకురండి. మీ ముష్టిలో గల వస్తువు ఏదో చెప్పమనండి. వారు ఎలా గుర్తిస్తారో తెలుసుకోండి.

**చదివి- తెలుసుకోండి**

- ముక్కు అన్ని రకాల వాసనలను గ్రహిస్తుంది.
- ముక్కు శ్వాసించడానికి అవసరమైన అవయవం.

వాసననుండే గుర్తించగల 10 వస్తువుల పేర్లు కింద రాయండి.

__________, __________, __________, __________, __________,

__________, __________, __________, __________, __________.

జలుబు చేసినప్పుడు వాసనను గుర్తించవచ్చా? ప్రయత్నించండి.

**కార్యాచరణం :**

ఈ కింది చిత్రాలలో ఇవ్వబడిన కార్యాచరణాలు సరి (✓) లేదా తప్పా (X) గుర్తించండి. తప్పైతే ఎందుకో ప్రతి చిత్రం కింద రాయండి.






__________ __________ __________ __________

__________ __________ __________ __________

__________ __________ __________ __________

©KTBS Not to be republished

నాలుక :

ఈ రోజు రమేష్ పాఠశాలలో విశేషమైన మధ్యాహ్న భోజనం. పాయసం, నిమ్మ పండు చిత్రాన్నం, మిరపకాయ బజ్జీ, కాకరకాయ గొజ్జు ఇవన్నీ ఉన్నాయి. వీటిలో మీకు ఏది ఇష్టం? ఎందుకు?

**కిందివాటి రుచిని రాయండి.**

పాయసం ____________

నిమ్మపండు చిత్రాన్నం ____________

కాకరకాయ గొజ్జు ____________


మిరప కాయ బజ్జీ ____________

**కిందివాటి రుచి మీకు ఎలా తెలిసింది? నాలుకను ఇంకా ఏయే పనులకు ఉపయోగిస్తారు?**

**చదివి-తెలుసుకోండి**



- నాలుక ఆహార పదార్థాల రుచిని గ్రహిస్తుంది.
- ఆహారాన్ని పంటి వైపుకు త్రోయడానికి సహాయపడును.



- మాటలాడుటకు సహాయ పడుతుంది.

మీరు నాలుకను ఉపయోగించకుండా మాట్లాడటానికి ప్రయత్నించండి.

©KTBS Not to be republished

**కార్యాచరణం :**

ఈ కింద కొన్ని వాక్యాలు ఉన్నాయి. వీటిని దృష్టిసారించి చదవండి. తప్పైన వాక్యాన్ని సరిచేసి రాయండి.

1. ప్రతిరోజు పళ్ళను తోమునప్పుడు నాలుకను వ్రేళ్ళతో రుద్ది శుభ్రం చేయరాదు. దీనివల్ల నోటి వాసన రాదు.

______________________________

______________________________

______________________________

2. భోజనం చేసిన తరువాత నోటిని నీటితో భాగా కడగరాదు. దీనివల్ల నాలుక, పళ్ళు శుభ్రమవుతాయి.

______________________________

______________________________

______________________________

3. చాలా చల్లని, చాలావేడి గల ఆహార పదార్థాలను సేవించడంవల్ల నాలుక ఎక్కువ రుచిని గ్రహిస్తుంది.

______________________________

______________________________

______________________________

4. చూపైన వస్తువులను నోటిలో పెట్టుకొంటే నాలుకకు గాయం ఏర్పడదు.

______________________________

______________________________

______________________________

©KTBS Not to be republished


## చర్మం :

అమ్మా నొప్పి! అని తారా అరిచింది. చుట్టూవున్న వారంతా భయపడ్డారు. తారా ఆశాను చూపి ఆమె జోరుగా గిచ్చింది అని చెప్పింది. ఆశా గిచ్చినదానికి తారాకు ఎందుకు నొప్పి అయింది?

వడ్డించిన భోజనం వేడిగా ఉంద లేదా అని ఎలా మీరు తెలుసుకోగలరు?

కంటికి బట్ట కట్టుకోండి. చేతికి దొరుకు వస్తువులను ముట్టి చూడండి. అది ఏ వస్తువో గుర్తించగలరా? మీకు గుర్తించడానికి ఎలా సాధ్యమయింది?

**చదివి-తెలుసుకోండి**



- చర్మం మన శరీరాన్నంత ఆవరించియున్నది.
- వస్తువులు చర్మానికి తగిలినప్పుడు మనకు వేడి, చల్లని, నునుపు, గరుకు వీటి అనుభవం కలుగుతుంది. ఇదికాక స్పర్శ, మరియు నొప్పి అనుభవమూ కలుగుతుంది.

**మీరు చర్మాన్ని ఎలా కాపాడు కొంటారు?**

**ఖాళీ స్థలాన్ని సరైన పదాలతో నింపండి :**

1. స్నానం చేయడంవల్ల __________ శుభ్రంగా ఉంటుంది.
2. పండ్లు, కాయగూరలు తినడంవల్ల చర్మం __________ గా ఉంటుంది.
3. చర్మం శుభ్రంగా లేకపోతే __________ రోగాలు వస్తాయి.
4. అప్పుడప్పుడు నూనె రాసుకొని స్నానం చేయడంవల్ల చర్మం __________ గా ఉంటుంది.
5. బ్లేడు, సూది మొదలైన చూపైన పదార్థాలు తగిలినప్పుడు __________ చర్మానికి అవుతుంది.

**చదివి-తెలుసుకోండి**

కన్ను, చెవి, ముక్కు, నాలుక, చర్మం ఇవి చూడటానికి, వినడానికి, వాసన చూడటానికి, రుచి, స్పర్శను అనుభవించడానికి సహాయపడుతాయి. కావున ఈ ఐదు అవయవాలను **పంచేంద్రియాలు** లేదా **జ్ఞానేంద్రియాలు** అంటారు.

©KTBS Not to be republished

**కార్యాచరణం :**

చిత్రాలను గమనించండి. వాటికి సరైన జ్ఞానేంద్రియాలను జతపరచండి.



జ్ఞానేంద్రియాల సరళ రేఖా చిత్రాలను మీ నోటు పుస్తకంలో గీయండి.

ఆసుపత్రికి వెళ్ళినపుడు జ్ఞానేంద్రియాల చిత్ర పటాలు ఉంటే చదవండి.

కొంతమందికి కన్నుగాని, చెవిగాని సరిగ్గా పని చేయదు. అలాంటివారికి విశేషమైన సౌకర్యాలు కావలసి ఉంటుంది. వారిని కించపరచరాదు వారికి సహాయం చేయు మనోభావం పెంచుకోండి.



©KTBS Not to be republished

# పాఠం - 11

# దంతాల మహత్యం

**ఈ పాఠం నేర్చుకున్న తరువాత మీరు,**

- దంతాలు, దంతాల రకాలు, పనులు వాటి శుభ్రతా అలవాట్లను రూఢీ చేసుకుంటారు.

కుందేలు, కుక్క స్నేహితులు. అవి ఒకరోజు కొలను దగ్గర వెళ్ళుతుండెను.

కుందేలు : ఆహా! కావలసినంత గడ్డి పెరిగింది. నేను త్వర త్వరగా తింటాను.

కుక్క : ఏయ్! అక్కడ చూడు మాంసం ముక్క ఒకటి పడింది. దాన్ని కొరికి ముక్కలు చేసి తింటాను.

కుందేలుకు కుక్క మాంసాన్ని ముక్కలు చేసిన విధానం చూసి ఆశ్చర్యమయింది.

కుందేలు : అయ్యా! మిత్రమా అదెంత త్వరగా మాంసాన్ని ముక్కలు చేశావు?

కుక్క : నా ఈ పళ్ళను చూశావా? ఎంత చూపుగా ఉన్నాయి. అయితే నీలాగా నాకు గడ్డి తినడానికి సాధ్యం కాదు.

కుందేలు : (నవ్వుతూ) నా చూపుడు పళ్లను చూడు. ఇవి గడ్డిని బాగా కత్తరిస్తాయి తెలుసా?


కుక్క : నిజం నాకోర పళ్ళు మాంసాన్ని ముక్కలు చేసినట్లు!

కుందేలు మరియు కుక్క సంభాషణ విన్నారు కదా ? ఇప్పుడు

అద్దం ముందు నిలబడండి. మీ పండ్లను గమనించండి.

మీస్నేహితుని దంతాలు చూడండి. ఎన్ని దంతాలు ఉన్నాయో లెక్కించండి. అన్ని దంతాలు ఒకేలాగా ఉన్నాయా? ముందుగానున్న దంతాలను గమనించండి.


©KTBS Not to be republished



ఇవి వెడల్పుగా నున్నాయి. వీటికి అంచులు ఉన్నాయి ఇవే దంతాలు , ఇలాంటి దంతాలు మీకు ఎన్ని ఉన్నాయి?

మీ స్నేహితుల పండ్లు, కాయగూరలు తినునప్పుడు ఈ దంతాల పనిని గమనించండి.


చూపుడుదంతాలు ఆహారాన్ని కత్తరించుటకు సహాయపడుతాయి.



చూపుడు దంతాల ప్రక్కలో గల దంతాలను మీ స్నేహితుల నోటిలో గమనించండి. ఇవి కొంచెం పొడవుగా ఉన్నాయి మరియు చూపుగా ఉన్నాయికదా? ఇవే కోర దంతాలు? చెరకు మొదలైన గట్టిగానున్న పదార్థాలను మీ స్నేహితులు తినునపుడు ఈ దంతాల పనిని గమనించండి.

కోరదంతాలు ఆహారాన్ని చీల్చుటకు సహాయపడుతాయి.

కుక్క, పులి మొదలైన మాంసాహార జంతువులలో కోరపండ్లు ఎక్కడ పొడవుగా, చూపుగా ఉంటాయి. ఎందుకు? ఆలోచించండి.



ఒక కొబ్బరి ముక్క నమలడం ప్రారంభించండి. నోటిలో ఏ భాగంలో నములుతారు తెలపండి. దవడలోగల పండ్లు దవడ పండ్లు. మీ స్నేహితుల దవడలోగల పెద్ద పండ్లను గమనించండి. అవి పెద్దగా ఉన్నాయి మరియు చదునుగా ఉన్నాయి.

దవడ పడ్లు ఆహారాన్ని రుబ్బడానికి సహాయ పడుతాయి.

©KTBS Not to be republished

**కార్యాచరణం :**

పండ్లు లేని వారి నోటిని గమనించండి. వీరు ఎలాంటి పదార్థాలను తింటారు? ఎలా తింటారు? చూడండి.

**చేసి-చూడండి**

ఉపాధ్యాయుల సహాయంతో లేక మీ స్నేహితులతో కలిసి మట్టి లేక బెండుతో పండ్ల మాదరి తయారు చేయండి. తరువాత వాటి పేర్లు చెప్పండి.

కరీం 7 నెలల బిడ్డ. ఇప్పుడు పండ్లు మొలుస్తూ ఉన్నాయి. ఇవి పాల పండ్లు. జాన్‌కు ఇప్పుడు 8 సంవత్సరాలు. వానికి పండ్లు ఊడడం ప్రారంభమైనాయి. అలాగే ఆ స్థలంలో కొత్త పండ్లు వస్తున్నాయి. సురేశ్‌కు ఇప్పుడు 35 సంవత్సరాలు, అతనికి మొత్తం 32 పండ్లు ఉన్నాయి రంగవ్వకు ఇప్పుడు 70 సంవత్సరాలు. ఆమెకు ఎన్నో పండ్లు ఊడిపోయాయి. రంగవ్వకు రాలిన పండ్లు మళ్ళీ పుట్టవు.

**కార్యాచరణం :**

మీ దంతాలు లెక్కించి రాయండి. ☐

ఊడిపోయిన మీ దంతాలు లెక్కించి రాయండి. ☐

మీకు గల మొత్తం దంతాలు. ☐

**చదివి-తెలుసుకోండి**

1 సంవత్సరంనుండి 6 సంవత్సరాల వయస్సుగల పిల్లలలో కనబడు పండ్లు పాల పండ్లు. సుమారు 7 - 8 సంవత్సరాలునప్పుడు పాల పండ్లు ఊడిపోవడం ప్రారంభిస్తాయి. ఆ స్థలంలో కొత్త పండ్లు మళ్ళీ మొలుస్తాయి. ఇవే శాశ్వత పండ్లు శాశ్వత పండ్లు ఊడిపోతే మళ్ళీ పుట్టవు. కాబట్టి శాశ్వత పండ్లను జాగ్రత్తగా కాపాడుకోవాలి. పెద్దవాళ్ళకు (వయస్సులకు) మొత్తం 32 పండ్లు ఉంటాయి, వీటిలో 8 దవడపండ్లు, 4కోర దంతాలు, 20 చూపుడు పండ్లు ఉంటాయి. చిన్న పిల్లలలో మొత్తం 20 పాల దంతాలు ఉంటాయి.

©KTBS Not to be republished